ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్ గోరా శాస్త్రి

ఉదయం ★ Regd. A-309.

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు 28–00	రు. 23–00
అర్ధ సంవత్సరానికి	రు. 15–00	రు. 12–50
మూడు నెలలకు	రు. 8–00	రు. 6–20

ప్రతిఒక్కరు కోరునది...
గవర్నర్ జోడీ బీడీలు
మీ ఇష్టమైన బ్రైట్ లీఫ్ కొట్లలోను దొరుకును
GOVERNOR BEEDI FACTORY, MADRAS-12
Distributors: S. K. పాషా
1854 మహాకోరోడ్ సికిందరాబాద్ A.P.

110570

సంపుటి: 3 సంచిక 165 * సికిందరాబాద్ 19-3-1963 మంగళవారం * 6 పేజీలు 7 నయా పైసలు

త్వరితగతిలో పారిశ్రామికాభివృద్ధికి సర్వతోముఖ కృషి

రాష్ట్ర ప్రభుత్వం దృఢసంకల్పంతో ఉన్నదని అసెంబ్లీలో మంత్రి లక్ష్మీనరసయ్య ప్రకటన

చిన్న, మధ్యరకం పరిశ్రమల పెంపుదలకు అనుకూల వాతావరణాన్ని కల్పించడానికి తగిన మార్గాలు అన్వేషిస్తున్నామని వివరణ

కొత్తగా ఆర్డినెన్సు ఫ్యాక్టరీల స్థాపనకు రాష్ట్రాల సహాయం

రాజ్యసభలో రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ రఘురామయ్య వెల్లడి

న్యూఢిల్లీ మార్చి 18 (పి. టి. ఐ.)

ఆయా రాష్ట్రాలలో కొత్తగా రక్షణ సామగ్రుల ఉత్పత్తి ఫ్యాక్టరీల స్థాపనకు రాష్ట్రాలనుండి సహాయాన్ని కోరడం జరుగుతుందని రక్షణ ఉత్పత్తి శాఖామంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడు రాజ్యసభలో తెలిపారు.

సభ్యులు శ్రీయుతులు నీలాకాంత అయ్యపూరియా అబ్దుల్ ఘనీలు అడిగిన మరో ప్రశ్నకు రక్షణమంత్రి శ్రీ చవాన్ సమాధానమిస్తూ, రక్షణ సామగ్రి తయారీకి వీలుగా దేశంలో పెంచాల్సివున్న "ఆర్డినెన్సు ఫ్యాక్టరీల" సంఖ్యగురించి వాటి నిర్మాణ నిమిత్తం ప్రజాపనుల మంత్రిత్వశాఖ వెల్లడించగలదని అన్నారు.

ఇరాక్ నూతనప్రభుత్వాన్ని గుర్తించడంలో జాగు చేయలేదని ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, మార్చి 18 (పి టి ఐ)

ఇరాక్ నూతన ప్రభుత్వాన్ని పరిగడించడంలో జాగుచేయలేదని విదేశాల మంత్రి చెహ్రూ నేడు లోక్ సభలో అన్నారు.

నూతన ప్రభుత్వాన్ని గుర్తించవలసి వచ్చినా ఆర్థనగా చాలా త్వరితగతిన పరిశీలించి గుర్తింపు తెలియచేసినట్టు ప్రధాని శ్రీ మిశ్రాకు సమాధానం చెప్పారు.

శాసన సభలో పరిశ్రమల శాఖపద్దుల ప్రతిపాదన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు మార్చి 18

త్వరిత గతిలో పారిశ్రామికాభివృద్ధిని సాధించాలనే ఆశయ సాఫల్యానికై సర్వవిధాలా కృషి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం దృఢసంకల్పంతో ఉన్నట్టు పరిశ్రమలశాఖ మంత్రి డాక్టర్ యమ్. యన్. లక్ష్మీనరసయ్య నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

1963-64 సంవత్సరం పరిశ్రమల శాఖ పద్దులను సభకు సమర్పిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

మనదాకికి తటస్థించిన అంతరాయ పరిస్థితి కారణంగా ప్రజాశక్తిలో పరిశ్రమలకు కేటాయించిన నిధులకు తగ్గించారనీ, తత్ఫలితంగా గత సంవత్సరం పారిశ్రామికాభివృద్ధి "ఆశించినంతగా" సాధ్యంకాలేదని అయినప్పటికీ కూడా 1963-64 సంవత్సరాభివృద్ధికై సకల చర్యలను గైకొనవలసినదని ఆయన అన్నారు.

శ్రీ లక్ష్మీనరసయ్య ఇంకా ఇలా అన్నారు:

"పరిశ్రమల" పద్దుక్రింద ఒకకోటి డెబ్బయ్ రెండు లక్షల నలభై ఎనిమిది వేల ఒక వంద రూపాయలను పారిశ్రామికాభివృద్ధికై "పెట్టుబడి" క్రింద మూడుకోట్ల అరవై ఆరు లక్షల యాభై ఏడువేల ఏడు వందల రూపాయలను సభవారు మంజూరు చేయాలని ప్రతిపాదిస్తున్నారు మనరాష్ట్రాన్ని సత్వరం పారిశ్రామికీకరించ వలసిన అవసరానికి ఈ సభవారు ఇస్తున్న ప్రాముఖ్యాన్ని బట్టి చూచినప్పుడు మొత్తం పారిశ్రామికరంగంలోపం నేను ప్రతిపాదించిన గ్రాంటు చాలా స్వల్పమైనదని, ఎంతమాత్రం సరిపోనదని నా అభిప్రాయం. ఈ నా

(మిగతా 8వ పేజీలో)

మరమగ్గాల పరిశ్రమపై సమగ్ర విచారణ

శ్రీ అశోక్ మెహతా వివరణ

హైదరాబాదు మార్చి 18 పి. టి. ఐ

ఒక ప్రత్యేక నిర్ణయానికి రావలసిందని తమ కమిటీకి ఎట్టి ఆదేశాలను యివ్వలేదని మరమగ్గాల కమిటీ అధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా నేడు ఇక్కడ అన్నారు

వస్త్రాలు కుటీర పరిశ్రమలదృష్ట్యా మగ్గాల పరిశ్రమ స్థానాన్ని పరిశీలించడమేగాక, పరిశ్రమకు సంబంధించిన అన్ని వివరాలను కూలంకషంగా పరిశీలించాలని తనను కోరారని, ఇది చాలా సమగ్రమైన విచారణ అని ఆయన అన్నారు

ఆంధ్రప్రదేశ్ వాణిజ్యం పరిశ్రమల ఫెడరేషన్ వారు ఆయనకు కమిటీ సభ్యులకు చేసిన ఒక విందులో ప్రసంగిస్తూ ఆయన వివిధ ప్రయోజనాల దృష్ట్యా ఈ కమిటీని ఏర్పాటు చేసినందున ఈ సమస్యను వివిధ దృక్పథాల నుండి సరళమైన దృష్టితో పరిశీలించాలన్న విషయం విదితమయిందని అన్నారు.

జీవనప్రమాణం పెరగాలని దేశంలో ప్రతిఒక్కరూ వాంఛిస్తున్నారని యిది వినియోగ విధానంలో మార్పుతో కూడుకొని ఉన్నదని ఉత్పత్తి విధానంలో మార్పు సంభవించినదే తీరిలో మార్పు సాధ్యంకాదని అన్నారు

వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో ఉత్పత్తుల పెరుగుదల, కార్మికులకు లాభాలవంటి ప్రయోజనాలు ఉండాలని ఉత్పత్తి విధానంలో అభివృద్ధి జరిగినప్పుడు మాత్రమే కార్మికులకు గిరాకీలేక లాభాలు కూడా పెరుగగలవని అన్నారు.

పెద్దపెద్ద పారిశ్రామిక సంస్థల నిర్వాహకులు వల్లగాని లేక యితరులు పెద్ద పారిశ్రామికవేత్తలు అవడంవల్లగాని ఈ విప్లవాత్మకమైన మార్పు జరుగదని ఇటువంటప్పుడే సమర్థవంతమైన నాయకత్వంద్వారా వివిధ వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు ప్రధాన పాత్రను నిర్వహించాలని అన్నారు.

అటువంటి ప్రజ్ఞావిశేషాలు సహకార సమన్వయాల ద్వారా అభివృద్ధిలో నూతన పరిణామం రాగలదని ఆశిస్తున్నామని అన్నారు.

కమిటీ ప్రశ్నలకు సమాధానాలను పంపే తుదిగడువును ఏప్రిల్ 15 వ తేదీనుండి మే 15 వ తేదీకి మార్చడం జరిగిందని ఆయన సమావేశంలో వెల్లడించారు.

ముందుగా శ్రీ అశోక్ మెహతాకు, కమిటీ సభ్యులకు ఫెడరేషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ స్వాగతం చెప్పారు.

సహారాలో అణ్వాస్త్ర పరీక్షల పునరుద్ధరణ

జెనెవా, మార్చి 18

సహారాలో (ఫ్రాన్స్ అణ్వస్త్ర పరీక్షలను పునరుద్ధరించడం పట్ల ఆల్జీరియా అసంతృప్తి వ్యక్తం చేసింది.

డెయిలీమెయిల్ ఢిల్లీ విలేకరి దారుణ హత్య

న్యూఢిల్లీ మార్చి 18 (పి. టి. ఐ)

లండన్ "డెయిలీ మెయిల్" పత్రిక ప్రత్యేక విలేఖరి శ్రీ లారెన్స్ పి అట్కిన్సన్ తెల్లవారేసరికి తన గదిలో చచ్చి పడి ఉన్నారు.

అరవై రెండేళ్ళ వయస్సుగల శ్రీ అట్కిన్సన్‌ను ఆయన స్నేహితులు అభ్యాయంగా "అంకుల్ లారీ" అని పిలిచేవారు.

ఆయన్ని గతరాత్రి ఎవరో గొంతు నులిమి చంపివేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు

ప్రొద్దున్నే ఆయన్ని నిద్ర లేపడానికి వెళ్ళిన ఆయన నౌకరు ఆయన తన గదిలో చచ్చిపడి ఉన్నట్టు కనుగొన్నాడు

నౌకరు ముందు ఆయన్ని పిలిచాడట. సమాధానం రాకపోగా వడక దగ్గరగా వెళ్ళాడట ఆయన పడకపై కదలక మెదలక పడి ఉండటం చూసి గదినుండి బయటికి పరుగెత్తి పక్కన గదులలో ఉన్న వాళ్ళనుపిలిచాడట వాళ్ళు వెంటనే పోలీసులకు తెలియ జేశారు

పోలీసులు వచ్చి చూడగా శ్రీ అట్కిన్సన్ మెడచుట్టూ గుడ్డచుట్టబడి ఉంది. ముఖం మీద రజాయి కప్పబడి ఉంది గది అంతా చిందర వందరగా ఉంది టేబుల్ సొరుగులు అల్మారా తీరులా తెరవ బడి ఉన్నాయి.

మృత దేహాన్ని శవపరీక్షకు పంపారు పి ఐ. డి. క్రింద్రాంధ్రానికి చెందిన ఒక ప్రత్యేకాధికారిని దర్యాప్తుకు నియమించారు

యు ఎన్. ఐ. విలేఖరి ఇంకా ఈ క్రింది వివరాలు తెలుపుతున్నారు.

నౌకరుతాగానే గది తలుపులు తెరిచి ఉన్నాయి.పోలీసులు వచ్చిచూడగా శ్రీ అట్కిన్స్ మృతదేహం నగ్నంగా పడి ఉంది రెండువైపు జామాలు మెడకుగట్టిగా చుట్టుబడి ఉన్నాయి ఇది హత్యకేనే అయి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు.

హత్య జరిగిన స్థలాన్ని పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ కూడా చూసివచ్చారు

శ్రీ అట్కిన్సన్ ఇండియాలో పేరు మోసిన జర్నలిస్టు.

1946 సంవత్సరంవరకు కలకత్తాలో "ఈవినింగ్ స్టార్" అనే పత్రికకు ఆయన సంపాదకత్వం వహించారు

వార్త తెలియగానే ఎంతో మంది భారతీయ విదేశ పత్రికల విలేఖరులు, శ్రీ అట్కిన్సన్ స్నేహితులు ఆయన ఇంటికి వెళ్ళారు.

పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ బి. బి. కెనర్జీ సమక్షంలోనే పోస్టుమార్టం దర్యాప్తు పూర్తి చేయ బడింది

శ్రీ అట్కిన్సన్ ఒక పాకిస్తాన్ పత్రికకు కూడా విలేఖరిగా ఉన్నారు.

మార్చి 17న నగరంలో 'క్షుద్బాధ నివారణ వారోత్సవానికి', ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం

కాంగ్రెస్ సంస్థలో దొంగ సభ్యత్వ సమస్య

ఎ. ఐ. సి. సి చేత త్రిసభ్య కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లీ మార్చి 18 (పి. టి. ఐ.)

కాంగ్రెస్ సంస్థలో దొంగ సభ్యత్వపు పద్దు నేర్పుకుండా తనిఖీ చేసేందుకై మార్గాలను ఉపాయాలనుసూచించేందుకై ఎ. ఐ. సి. సి. ముగురు సభ్యులతో కూడిన ఒక సంఘాన్ని నియమించినట్టు తెలుస్తున్నది

ఈ కమిటీలో శ్రీయుతులు యు యస్. ధేబర్ సాదిక్ అలీ సి సుబ్రమణ్యంలు సభ్యులుగా ఉన్నారు.

ఈ కమిటి ఈ విషయాన్ని గురించి వ్యక్తిగతంగాగాక సూలంగా విచారణ జరుపుతుందని కూడా తెలుస్తున్నది

నల్గొండకు మంచి నీటి సరఫరా పథకం క్రింద రు. 5.83 లక్షలు

ప్రభుత్వం కేటాయించినట్టు పరిషత్ అధ్యక్షుడు శ్రీ జి. యస్. రెడ్డి వెలడి

నల్గొండ మార్చి 18 (ఎ యస్ యస్)

వివిధ గ్రామీణ నీటి సరఫరా పథకాల క్రింద నల్గొండ జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల 83 వేల రూపాయలను కేటాయించిందని జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జి. యస్ రెడ్డి అన్నారు.

స్వచ్ఛమైన నీటి సరఫరా పథకం క్రింద 95 వేల రూపాయలను మిగిలిన మొత్తాన్ని మంచి నీటి బావుల త్రవ్వకానికి ఖర్చుపెట్టడానికి సంకల్పించామని అన్నారు.

ప్రతి గ్రామంలో కనీసం ఒక మంచి నీటి బావినైనా ఏర్పాటు చేయాలని సంకల్పించారు.

చైనా-పాక్ సరిహద్దు ఒప్పందం సమితి తీర్మానానికే విరుద్ధం

భద్రతా మండలి అధ్యక్షునికి ఇండియా లేఖ

న్యూఢిల్లీ, మార్చి 18 పి. టి. ఐ.)

చైనాతో పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందం కుదుర్చుకోవడంద్వారా "1948 ఏప్రిల్ 17వ తేదీ భద్రతామండలి తీర్మానాన్ని 1949 ఆగస్టు 13వ తేదీన సమితి కమిషన్ చేసిన తీర్మానాన్ని కరాచీ తనకు అనుకూలంగా తారుమారుచేయడమేకాక మరొక దురాక్రమణ దేశమయిన చైనాకు కూడా అనుకూలంగా ఉండేట్టు చేసిందని" భద్రతామండలికి ఇండియా తెలియచేసింది.

చైనా పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందంపట్ల ఆక్షేపణ తెలుపుతూ ఈనెల 16వ తేదీనభద్రతామండలి అధ్యక్షునికి సమితి శాశ్వతప్రతినిధి భారత ప్రతినిధి గ్రాసిన లేఖలో ఇలా పేర్కొన్నారు.

"దురాక్రమణచేసిన భూభాగంనుండి ఖాళీ చేయవలసిన విద్యుక్తధర్మాన్ని నిర్వర్తించవలసిన పాకిస్తాన్ ఆ ప్రాంతంపై తన అధికారాన్ని ఆపాదించుకోవడమేకాక భారతదేశ భద్రతకూ ప్రాదేశిక సమగ్రతకూ భంగం కలిగించడానికి ఆ ప్రాంతం విషయంలో చైనాతో బేరసారాలకుకూడాదిగింది" భారతదేశ చారిత్రిక ఈ లేఖను నేడు ఇక్కడ విడుదలచేశారు

భారతదేశ సార్వభౌమాధికారాన్ని 1948 జనవరి 17వ తేదీనాటి భద్రతామండలి తీర్మానాన్ని ఉల్లంఘిస్తున్నామని తెలిసి కూడా కావాలని బుద్ధిపూర్వకంగా ఈ సరిహద్దు ఒప్పందం కుదుర్చుకొన్నారని ఈ లేఖలో పేర్కొన్నారు.

బంగారం లేకుండా జీవించవచ్చును కాని పానీసలుగా మాత్రం జీవించలేము

వైమానిక దళాన్ని పటిష్టం చేయడానికి వివిధ చర్చలు

గైకొనాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని చవాన్ వెల్లడి

న్యూఢిల్లీ మార్చి 18 (ఎ టి ఐ)

వైమానిక దళాన్ని పటిష్టం చేయడానికై వివిధ చర్యలు గైకొనేందుకు ప్రభుత్వం శీఘ్రంగా ఆలోచిస్తున్నదని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోకసభలో శ్రీ హెచ్. వి. కామత్‌కు చెప్పారు.

ఈ చర్యలను అమలు చేయడమన్నది మిత్రదేశాలనుండి లభ్యమయ్యే సహాయంపైనే చాలావరకు ఆధారపడి ఉందనీ, ఈ విషయాలను ప్రజాక్షేమకర దృష్ట్యా వెల్లడించడం సాధ్యం కాదని ఆయన అన్నారు.

నిజామాబాద్‌లో అగ్నిప్రమాదం

150 గుడిసెలు దగ్ధం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, మార్చి 18

నిజామాబాద్‌లోని మున యిపురలో నేటి మధ్యాహ్నం అగ్ని ప్రమాదం సంభవించిన పరిణామంగా 150 గుడిసెలు దగ్ధమయాయి మరిమూడు రు. 30 వేల విలువగల ఆస్తి నష్టమైనట్టు అంచనా వేసారు.

స్థానిక పురపాలక సంఘ మాజీ అధ్యక్షులు శ్రీ ఎ. శేషన్ దాసు ప్రభృతులలో ఒక కమిటీ ఏర్పాటయిదాదితులకు నేడు ఆహారం సరఫరా చేసారు.

నదీ జలాల పంపిణీ సమస్య:

ఆంధ్ర, మైసూరు, మహారాష్ట్ర కాంగ్రెస్ యం. పి.ల చర్చల వైఫల్యం

న్యూఢిల్లీ, మార్చి 18 (పి. టి ఐ)

కృష్ణా గోదావరీ నదీజలాల పంపిణీ విషయమై అంగీకృత పరిష్కారానికి రావడానికి సమావేశమైన ఆంధ్ర, మైసూరు, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన పార్లమెంటు సభ్యులు ఒక పరిష్కారానికి రాలేకపోయారు.

విభిన్న దృక్పథాల మధ్య సామరస్యం సాధించడానికి ఎంతగా ప్రయత్నించినప్పటికీ అంగీకృత పరిష్కారం కుదర లేదని పార్లమెంటు సభ్యులు ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖ మంత్రికి తెలిపారు.

ఉమ్మడి సమాలోచనలు జరిపిన పార్లమెంటు సభ్యులు శ్రీ బూర్గుల రామకృష్ణారావు, డాక్టర్ కె. యల్. రావు (ఆంధ్ర); శ్రీ ఎ. పి. షిండే, శ్రీ యస్. డి. పాటిల్ (మహారాష్ట్ర); శ్రీ ఆర్. జి. దూబే, శ్రీ హెచ్. సిద్దావన్న (మైసూరు).

మూడు రాష్ట్రాలకు చెందిన ఈపార్లమెంటు సభ్యులు మరిమూడు ముప్పై గంటలపాటు చర్చలు జరిపారు. గత రెండు వారాలనుండి చర్చలు సాగుతూనే ఉన్నాయి.

కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖ గుల్జారీలాల్ నందా నిపార్సుల దృష్ట్యా రాష్ట్రప్రభుత్వాలు అభిప్రాయాలు తెలుపుకున్నతరువాత తమ నిర్ణయాన్ని ప్రకటిస్తుంది.

ఇల్లాతీ కమిషన్ నివేదిక. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలతో సహా త్వరలోనే లోక్ సభకు సమర్పించ బడుతుంది.

పారిశ్రామిక రంగంలో మందకొడితనం

శ్రీ పిల్లలమర్రి ప్రభృతుల విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 18

రాష్ట్ర పారిశ్రామిక రంగంలో పరిగా అభివృద్ధి జరగక పోవడం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెంటినీ శ్రీ పిల్లలమర్రి వేంకటేశ్వర్లు (కమ్యూ) నేడు అసెంబ్లీలో నిశితంగా విమర్శించారు.

పరిశ్రమల పద్దులపై చర్చను ప్రారంభిస్తూ ఆయన పై విధంగా విమర్శించారు.

పారిశ్రామికాభివృద్ధికి ప్రాథమికావసరాలయిన నీటి సరఫరా, విద్యుచ్ఛక్తి సరఫరాలను సమకూర్చడంలో రాష్ట్రప్రభుత్వం విఫలమైనదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో ఇప్పటికేఉన్న పరిశ్రమలను విస్తృత పరచడానికి నూతన పరిశ్రమలను నెలకొల్పడానికి అణుయుక్తమైన దోహదం చేయలేదని ఆయన కేంద్రప్రభుత్వాన్ని విమర్శించారు.

ప్రథమ ద్వితీయ పంచవర్ష ప్రణాళికల మధ్యప్రదేశ్‌లో ప్రభుత్వరంగ పరిశ్రమలకు 200 కోట్లు, ఒరిస్సాలో రు. 281 కోట్లు పశ్చిమబెంగాల్ లో 121 కోట్లు మద్రాస్‌లో 71 కోట్లు మహారాష్ట్రంలో రు. 27 కోట్లు, బీహార్‌లో రు. 21 కోట్లు కేంద్రప్రభుత్వం వెచ్చించగా ఆంధ్రప్రదేశ్‌లో రు. 1.72 కోట్లుమాత్రమే వెచ్చించినదని ఆయన వివరించారు. పారిశ్రామికాభివృద్ధిలో ప్రాంతీయ అసమానతలను రూపుమాపవలసిన తన విద్యుచ్ఛక్తి ధర్మాన్ని తద్వారా కేంద్రం విడనాడినదని ఆయన విమర్శించారు.

రాష్ట్ర పారిశ్రామిక ప్రాజెక్టులపై కేంద్రం ఇంకెక్కువ సొమ్ము వెచ్చించాలని కోరుతూ శాసనసభలోనేకాక బయట కూడా ఉద్యమం నడపాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేసారు. స్వాతంత్ర్య సముపార్జన వాటికిముందే రాష్ట్రంలో నెలకొల్పిన బొగ్గు పరిశ్రమలు ధనాభావంవల్ల విస్తృత పరచడంలేదని ఆయన అన్నారు. హిందూస్తాన్ నౌకా నిర్మాణ కేంద్రం విస్తృత పరచే నిమిత్తం విదేశ మారక ద్రవ్యాన్ని గాక పదేళ్ళనుండి లభించ చేయనే లేదని ఆయన అన్నారు. నౌకా నిర్మాణ పరిశ్రమ నెలకొల్పకపోవడానికికూడా ఇదే కారణం చూపడం జరిగినదని ఆయన అన్నారు.

ఈ స్థల ఏర్పాటు కార్యక్రమం

(మిగతా 8వ పేజీలో)

యుద్ధం ద్వారా కమ్యూనిజం వ్యాప్తియే చైనా దురాక్రమణ ఆంతర్యం

శ్రీ అశోక్ మెహతా విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 18

ఒక దేశం మరొక దేశంపై జరిపేదాడి వంటిదిగానే చైనా దురాక్రమణను భావించి పూర్వంవలె ప్రభుత్వం అలవత్వంచెందకుండా చూపడానికై ప్రజలు నిరంతరం మెలకువతో కనిపెట్టి ఉండాలని సజాతోషలిస్ట్ పార్టీ నాయకుడు శ్రీ అశోక్ మెహతా నేడు ఇక్కడ ఉద్బోధించారు.

సామ్రాజ్యవాద విస్తరణే చైనా దురాక్రమణ ఆంతర్యమని ఆయన చిత్రీకరించారు.

"కమ్యూనిస్టు చైనాతో సైద్ధాంతిక సంబంధం కలవారిని ఒక కంటితో కనిపెట్టి ఉండాలి అని ఆయన అన్నారు

భారత సాంస్కృతిక స్వేచ్ఛాసంఘం నగరశాఖకు ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పై విధంగాఅన్నారు.

ఎప్పటికీకప్పుడు సరిహద్దులమార్పు చేసే విశాఖకర సిద్ధాంతాన్ని ప్రప్రథమంగా అమలపరించిన దేశం చైనాయే అని ఆయన అన్నారు.

ప్రపంచాన్ని మార్చి వేయాడానికి యుద్ధాన్ని కమ్యూనిస్టు చైనా ఆయుధంగా పరిగణించినదని ఆయన అన్నారు. "మానవునిలో సంచలనం" కలిగించే విధానంలో వారికి విశ్వాసం ఉన్నదని ఆయన అన్నారు. చరిత్రకు ముడిసరాలుగా మానవులను వారు పరిగణించరని ఆయన అన్నారు.

సాంస్కృతిక స్వాతంత్ర్యాలనే కాక పరిజాస్వామిక జీవన విధానాన్ని పరిరక్షించే చాధ్యతను కూడా ఈ సంఘం స్వీకరించినదని ఆయన అన్నారు. అత్యవసర దృక్పథం నడలినప్పుడల్లా దానిని పటిష్టం చేయాలని ఆయన అన్నారు.

పంచాంగం

మంగళవారం
19-3-1963

(శ్రీ శుభకృత్ సంవత్సర పాల్గుణ బహుళ నవమీపూర్తి, మూల ఉదయం 11-49 వరకు వర్జ్యం ఉదయం 10-6 మొదలు 11-49 వరకు పునర్వసు శ్రాద్ధ తిథి 9-48 మొదలు 11-26 వరకు.

వ్యాపారస్థులకు:- వెండి బంగారాల నిలకడ ప్రతి మాటు తేజి మాటెలు పెరుగుదల మిర్చి, ఖనిజములు పెరుగుదల.

రైతులకు:- క్రూర నక్షత్ర- అందువల్ల వ్యవసాయపువిషయానికి అనుకూలము కాదు.

మంచిచెడలు:- ప్రయాణాలకు దూరాలు దాటుట కలుగుట అధికారులను కలుసుకొనుటకు స్థిరాస్తి లావాదేవీలకు యంత్రములతో వ్యవహరించుటకు శుభకార్య నిర్ణయాల సంఘకార్యాలకు పత్రికలకు వౌకర్లతో విశేషములు వచ్చు సూచనలున్నవి.

అదృష్ట సంఖ్యలు:- 9-6-8

ఆంధ్రభూమి

మంగళవారం మార్చి 19.63

"ఆకలి నుండి విముక్తి"

ప్రపంచ వ్యాప్తంగా యిప్పుడు "ఆకలి నుండి విముక్తి" వారోత్సవం జరుగుతున్నది. ఐక్యరాజ్యసమితి యొక్క "ఆహార, వ్యవసాయ" అనుబంధసంస్థ ప్రేరణ వల్ల యీ ఉత్సవాలు జరుగుతున్నవి. సరియైన ఆహారంలేక అర్థాకలితో బాధపడేవారు ప్రపంచంలో మొత్తంమీద 150కోట్ల మంది ఉన్నారని నిపుణుల అంచనా. అనగా ప్రపంచ జనాభాలో ముప్పాతిక వంతు ప్రజలకు సరియైన తిండి లేదు! సంపన్న పాశ్చాత్యదేశాలూ, ఇంగ్లండు, అమెరికా, యిటు తూర్పున ఆస్ట్రేలియా, న్యూజీలాండు వంటి దేశాలను మినహాయిస్తే, తక్కిన వారికి పుష్టికరమైన తిండి లేదు. అందులో భారత ప్రజలు కూడా వస్తారు. ఈ సమస్యను పరిష్కరించడానికి అన్ని దేశాలూ సంఘటితమై చర్య తీసుకోవాలని ప్రచారం చేయడం కోసం "ఆకలినుండి విముక్తి" వారోత్సవాలు ఏర్పాటు చేయబడ్డాయి.

హైదరాబాద్‌లో వారోత్సవాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి సంజీవ రెడ్డిగారు అధికాహారోత్పత్తి ప్రాముఖ్యాన్ని ప్రస్తావించారు. ఆంధ్ర రాష్ట్రం మరీ అంత కరువు ప్రాంతం కాదుగాని "పుష్టికరమైన ఆహారం" అవసరానికి అది పోషకుకున్న అదృష్టవంతులలో రాష్ట్ర ప్రజలు చేరరు. తిండి గింజలు పండుతాయి; కాని వాటితోటే పుష్టికరమైన ఆహారం చేకూరదు. పాలు పళ్లు, కూరగాయలు, చేపలు- మొదలైనవి జోడిస్తేనే తిండికి పుష్టివస్తుంది. అవి ఏవీ? వాటి పుష్టి ఎంత? ఉన్నంతలో ఎంతమందికి అందుబాటులో ఉన్నాయి?

అంతకు పూర్వం సంగతి అటుంచి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండీ మనం అధికాహారోత్పత్తి సమస్యతో కుస్తీ పడుతున్నాము. ఎన్నెన్నో ప్రణాళికలు వేశాము కాని అనుకున్న ఫలితాలు రావడం లేదు. సాగు యోగ్యతల విస్తీర్ణం పెరుగుతోంది కాని ఆ నిష్పత్తిలో ఉత్పత్తి పెరగలేదు పరిగడా తరిగిపోతున్నది రాష్ట్ర ప్రభుత్వపు గణాంక వివరాలు శ్రద్ధగా పరిశీలిస్తే వాటినిండా బోలెడంత అయోమయం; అన్వయం కుదరదు. ప్రభుత్వపు పాడి కేంద్రాలలో పశువుల సంఖ్య పెరుగుతున్నట్లు అంకెలు చూపుతాయి. కాని పాల ఉత్పత్తి అంకెలు చూస్తే ఉత్పత్తి తగ్గిపోతూంటుంది. కీలకం ఎక్కడుందో తెలియదు. అఖిలభారత స్థాయిలోనూ అదే అయోమయం. వ్యవసాయోత్పత్తి పెరుగుతున్నదని కేంద్ర ఆహారశాఖ మంత్రి అంటే గరుగుతున్నదని పాణిగ్రహి మంత్రి అంటారు. ఒకటి సూతం నిజం: కోట్ల కొద్దీ రూపాయల ఖరీదుచేసే ఆహార ధాన్యాలను ఏటేటా విదేశాల నుండి తెప్పించుకుంటున్నాము.

భూ స్వామ్య రంగంలో సంస్కరణలు తీసుకువస్తే ఉత్పత్తి పెరుగుతుందని పాలక వర్గం ఆశించింది. కాని అలా జరిగినట్లు లేదు రెండింటికీ సంబంధంలేదని క్రమంగా రుజువవుతున్నది. కమతాలు మరీ చిన్నవైతే ఉత్పత్తి దెబ్బతినవచ్చు కూడా ఆ సంగతుంచి రైతుకు కావలసిన సహాయం ప్రభుత్వం నుండి సక్రమంగా లభించడం లేదని సంజీవరెడ్డిగారే అంగీకరించారు. రసాయనిక ఎరువులకు విపరీతమైన కొరత ఏర్పడింది. రైతుకు సకాలంలో రుణాలు లభించడం లేదు; మేలు రకం విత్తనాలు సరఫరా కావు అన్ని సమస్యలే. ప్రతి రంగంలోనూ అసమర్థత; అవినీతి; అంతులేని జాప్యం. రైతులకు నిస్పృహ కలగడంలో ఆశ్చర్యమేముంది? ముఖ్య మంత్రి అన్నట్లు రైతులకు కావలసింది ఆచరణలో సహాయం. పోస్టాఫీసు కాని ఉపన్యాసాలూ, ఉద్ఘాటనలూ కావు.

అది తిండి గింజల ఉత్పత్తి సమస్య. పోగా కూరగాయలు, పళ్లు వీటి ఉత్పత్తి తగినంతగా పెంచి సామాన్యుడికి అందుబాటైన ధరలలో అందించడానికి ఎట్టి ప్రయత్నాలూ జరగడం లేదు. పాల ఉత్పత్తి సరే సరి; కనీసం కోడిగుడ్లు యివ్వ సామాన్యుడికి అందుబాటులో ఉంటాయా అంటే- అవీ దొరకవు ప్రభుత్వంవారి పథకాలన్నీ ఏమవుతున్నాయో తెలియదు. గుడ్డూ చేపలూ వీటి ఉత్పత్తి విషయంలో ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ తీసుకుంటున్నట్లు లేదు. ఆంధ్ర రాష్ట్రానికి సుమారు ఆరువందల మైళ్ల పొడువు సముద్రతీరం ఉంది ప్రభుత్వం సరియైన మార్గంలో కృషి చేస్తే భారీ ఎత్తున చేపల పరిశ్రమ రూపొందించ వచ్చును. రాష్ట్రావసరాలు తీరగా ఎగుమతిచేసే అవకాశంకూడా ఉంది. మనకు సహజ సంపదలను ప్రకృతి ప్రసాదిస్తున్నా కృషి లోపం వల్ల ఫలితం పొందలేకండా ఉన్నాము.

వీటన్నింటి వెనుకా వెనుకా భూతం వంటి మరొక సమస్య ఉంది అదే జనాభా సమస్య. క్షణ క్షణం పెరిగిపోతున్న జనాభాను అరికట్టే పథకాలు విజయవంతం కానిదే మన ఆహార సమస్య ఎన్నటికీ పరిష్కారం కాదు. ఎంత ఆహారాన్ని ఉత్పత్తి చేసినా అంతకు మించి జనాభా పెరిగిపోతూంటే "ఆకలి నుండి విముక్తి" సాధించడం స్వప్న వార్త. అధికాహారోత్పత్తి, జనాభా అదికోత్పత్తి — రెండూ వేరువేరుగా పరిష్కారానికి లోనవు.

శ్రీ గోల్వాల్కర్ బర్మా పర్యటనకు పాస్‌పోర్ట్ నిరాకరణ

న్యూఢిల్లీ మార్చి 18

ఆర్. యస్. యస్ నాయకుడు శ్రీ గోల్వాల్కర్‌కు బర్మా పర్యటించడానికి పాస్ పోర్టు నిరాకరించినట్టు విదేశాంగ వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీ దినేశ్ సింగ్ నేడు రాజ్యసభలో శ్రీ వాజ్‌పాయికు తెలియచేసారు.

వినాయకుడి వీణ

పాలనలో ఒక సామెత ఉంది. "గతంలో అధికారంలోఉన్నవాళ్ళు తమ అధికారం పోయాక దేశమే చెడిపోయిందంటారు; వర్తమానంలో అధికారంలో ఉన్నవాళ్ళు తాము వచ్చాక లేకపోతే దేశం గ్రహణంలో పడుతుందంటారు; ఇవాళ అధికారంలో లేనివాళ్ళు రేపటి నుండి అధికారంలోకి వస్తేగాని దేశానికి ముక్తి లేదంటారు" ఈ సామెత కాలూకు వివరణ అది శ్రీ కె. పి యస్ మీనన్ యీమధ్య ఢిల్లీలో యిచ్చిన రెండు ఉపన్యాసాలు చదివితే దీని సామెతలో లోతైన జీవితసత్యం ఉందనిపిస్తుంది శ్రీ మీనన్ మాజీ ఐ.సి.ఎస్. ఉద్యోగి స్వాతంత్ర్యానికి పూర్వమూ తరువాతకూడా కేంద్ర ప్రభుత్వంలో ఉన్నతపదవులు నిర్వహించారు; కొంతకాలం కమ్యూనిస్టు చైనాలో మన రాయబారిగా ఉన్నారు.

* * *

ఈమధ్య ఆయన ఢిల్లీలో (ఏదో సంస్థ ఆధ్వర్యాన) రెండు ఉపన్యాసాలు యిచ్చారు రెండవప్రసంగంలో ఆయన తీసుకున్న విషయం స్వాతంత్ర్యానికి పూర్వం ప్రభుత్వంలో ఐ సి ఎస్ ఆఫీసర్ల పాత్ర బ్రిటిష్ వారి హయాంలో ఐ. సి ఎస్ ఉద్యోగులు కాకినీయ మైనపాత్ర నిర్వహించారట. అప్పట్లో అప్పటి ఐ. సి ఎస్ ఆఫీసర్ల పోకడలు ఐ. సి. ఎస్ ఆఫీసర్లలో కొంతభాగమైనా పెట్టి వెళితే అవినీతి అందగొండి తనం ఉండేది కాదట. ప్రలోభాలు ఆవరం వాళ్ళకు లేదు ఎందేశంలో అప్పట్లోవాళ్ళు జీతాలూ అలవెన్సులూ నగదూ అతి సమృద్ధిగా ఉండేవి. అవినీతికి అందగొండి తనానికి పాల్పడే అవసరం వాళ్ళకు ఉండేదే కాదని శ్రీ మీనన్ వివరణ బ్రిటిష్ వారు మనకు అందించి వెళ్ళిన అమూల్య వారసత్వం ఆదర్శవంతమైన జిలా అధికార్లు తని మీనన్ విశ్వాసం అతిమానూ పాంతాలలో ఉన్నా ఐ సి ఎస్ ఆఫీసర్లు అహర్నిశలూ కష్టపడి పనిచేసి ఎంతో ఆదర్శవంతంగా ఉండేవారట.

* * *

అంత మనమైన యోగ్యతా సంపత్తిని తన సాటివారికి ఒక మాజీ ఐ సి ఎస్ ఉద్యోగి యిస్తూంటే కాదనడానికి మనమెవరం? "గత కాలము మేలు-వచు కాలము కంటెన్-" అని భావించడం మానవుల సహజ దౌర్బల్యం అప్పటి ఐ సి ఎస్. ఆఫీసర్లు గొప్ప అధికారులూ, పరిపాలకులూ కావచ్చు కాని ఆదర్శమూర్తులని, ప్రజల కన్న నిడ్డలనుకో కాకూడదని అంటే నమ్మడం కొంచెం కష్టం. స్వాతంత్ర్యం వచ్చాక ఇండియా ఎంత పోయిందో లేకుండా మారిపోయినా, అప్పటి ఐ. సి ఎస్ ఆఫీసర్ల పోకడలు పెద్ద బూడిదకుప్ప మిగిలిఉన్నాయట.

ఇంతకీ చెప్పొచ్చే దేమిటంటే ఈ నిదానం అవేది ముఖ్యంగా పని విషయంలో పరిపక్వత ప్రాధిపత్యాన్ని సహించిఉంది ఆ కాలాన్ని కూలద్రోయాలంటే ఎలాంటి విప్లవానికీ సాధ్యం కావడంలేదు. ఒక టేబుల్ మీద నుంచి కాగితం కదలాలి అంటే అది సర్వసాధారణంగా ఒక్క చిరుచుకు లేవలసిన అవసరమే ఉండదు కూడా గూడదూ అనుకుంటే ఒక్క తణుగగంలో సగం కన్ను తెరచి మళ్ళీ మరుతణమే కన్నుమూసేసి నిద్రలోపడుతుంది అయినా ఆఫీసుంటే వంటగదా ఏమన్నాసా పొయ్యికి దగలగానే అల్మారా అందులో వరస డబ్బాలలో అన్ని రకాల వస్తువులూ సగానికాలు పోవు సామాను అరదుకాటులో ఉండదానికి? ఆఫీసులోనూ ఆ సౌకర్యాలన్నీ ఉంటే ఇక వంటిటికీ దానికీ కేదా ఏముంది? అయినా వంటింట్లో కేసేది "అఫర్ ఆల్" వంట. దానికి కావలసిన సామాను గ్లాసులేకపోతే ఆకాశమూడా మాడుతుందని భయం ఆఫీసులో ఆ బాధేమీ లేదే! పని అయినప్పుడే అవుతుంది నింపాదిగా "కొందరగా అవలేదేం" అని ప్రశ్నించే వారెవరూ లేరు ఎవరైనా ఉన్నా మని తలఎత్తినా ఖాతరు చేయవలసిన అవసరం లేదు "కొందరగా వంటకాలేదేం పోవు నుండేం" అనిభర్త కోపంచే సే భయపడి గబగబా పని ముగించడానికి వారేమన్నా భార్యలా?

ఈ మధ్యనే కేంద్ర పెద్దలు ఆఫీసులో కాగితాలు చురుకుగా తిరగాలి అని హితబోధ చేశారు. ఏదో కాయితం పోటిస్తుటే వెత్తిన పోరుపెటుకుని లబోదిబోమంటున్న భార్య, ఎదురుగా పెద్ద కాగితపు ముక్కలు మిగిలిఉన్నాయట.

ఇంతకీ చెప్పొచ్చే దేమిటంటే ఈ నిదానం అవేది ముఖ్యంగా పని విషయంలో పరిపక్వత ప్రాధిపత్యాన్ని సహించిఉంది ఆ కాలాన్ని కూలద్రోయాలంటే ఎలాంటి విప్లవానికీ సాధ్యం కావడంలేదు. ఒక టేబుల్ మీద నుంచి కాగితం కదలాలి అంటే అది సర్వసాధారణంగా ఒక్క చిరుచుకు లేవలసిన అవసరమే ఉండదు కూడా గూడదూ అనుకుంటే ఒక్క తణుగగంలో సగం కన్ను తెరచి మళ్ళీ మరుతణమే కన్నుమూసేసి నిద్రలోపడుతుంది అయినా ఆఫీసుంటే వంటగదా ఏమన్నాసా పొయ్యికి దగలగానే అల్మారా అందులో వరస డబ్బాలలో అన్ని రకాల వస్తువులూ సగానికాలు పోవు సామాను అరదుకాటులో ఉండదానికి? ఆఫీసులోనూ ఆ సౌకర్యాలన్నీ ఉంటే ఇక వంటిటికీ దానికీ కేదా ఏముంది? అయినా వంటింట్లో కేసేది "అఫర్ ఆల్" వంట. దానికి కావలసిన సామాను గ్లాసులేకపోతే ఆకాశమూడా మాడుతుందని భయం ఆఫీసులో ఆ బాధేమీ లేదే! పని అయినప్పుడే అవుతుంది నింపాదిగా "కొందరగా అవలేదేం" అని ప్రశ్నించే వారెవరూ లేరు ఎవరైనా ఉన్నా మని తలఎత్తినా ఖాతరు చేయవలసిన అవసరం లేదు "కొందరగా వంటకాలేదేం పోవు నుండేం" అనిభర్త కోపంచే సే భయపడి గబగబా పని ముగించడానికి వారేమన్నా భార్యలా?

ఈ మధ్యనే కేంద్ర పెద్దలు ఆఫీసులో కాగితాలు చురుకుగా తిరగాలి అని హితబోధ చేశారు. ఏదో కాయితం పోటిస్తుటే వెత్తిన పోరుపెటుకుని లబోదిబోమంటున్న భార్య, ఎదురుగా కాగితపు ముక్కలు మిగిలిఉన్నాయట.

ఇంతకీ చెప్పొచ్చే దేమిటంటే ఈ నిదానం అవేది ముఖ్యంగా పని విషయంలో పరిపక్వత ప్రాధిపత్యాన్ని సహించిఉంది ఆ కాలాన్ని కూలద్రోయాలంటే ఎలాంటి విప్లవానికీ సాధ్యం కావడంలేదు. ఒక టేబుల్ మీద నుంచి కాగితం కదలాలి అంటే అది సర్వసాధారణంగా ఒక్క చిరుచుకు లేవలసిన అవసరమే ఉండదు కూడా గూడదూ అనుకుంటే ఒక్క తణుగగంలో సగం కన్ను తెరచి మళ్ళీ మరుతణమే కన్నుమూసేసి నిద్రలోపడుతుంది అయినా ఆఫీసుంటే వంటగదా ఏమన్నాసా పొయ్యికి దగలగానే అల్మారా అందులో వరస డబ్బాలలో అన్ని రకాల వస్తువులూ సగానికాలు పోవు సామాను అరదుకాటులో ఉండదానికి? ఆఫీసులోనూ ఆ సౌకర్యాలన్నీ ఉంటే ఇక వంటిటికీ దానికీ కేదా ఏముంది? అయినా వంటింట్లో కేసేది "అఫర్ ఆల్" వంట. దానికి కావలసిన సామాను గ్లాసులేకపోతే ఆకాశమూడా మాడుతుందని భయం ఆఫీసులో ఆ బాధేమీ లేదే! పని అయినప్పుడే అవుతుంది నింపాదిగా "కొందరగా అవలేదేం" అని ప్రశ్నించే వారెవరూ లేరు ఎవరైనా ఉన్నా మని తలఎత్తినా ఖాతరు చేయవలసిన అవసరం లేదు "కొందరగా వంటకాలేదేం పోవు నుండేం" అనిభర్త కోపంచే సే భయపడి గబగబా పని ముగించడానికి వారేమన్నా భార్యలా?

ఈ మధ్యనే కేంద్ర పెద్దలు ఆఫీసులో కాగితాలు చురుకుగా తిరగాలి అని హితబోధ చేశారు. ఏదో కాయితం పోటిస్తుటే వెత్తిన పోరుపెటుకుని లబోదిబోమంటున్న భార్య, ఎదురుగా

దేశంలో యుద్ధనౌకల తయారీకై చర్యలు

రెండు మూడు దేశాలతో రాయబారాలు జరుగుతున్నట్టు మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ మార్చి 18 (పి. టి. ఐ.)

భారతదేశంలో యుద్ధనౌకల ఉత్పత్తికి విదేశ సహకారం పొందే విషయంపై పరిశీలన జరుగుతున్నదని రక్షణ ఉత్పత్తి మంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడు లోక్‌సభలో తెలిపారు.

ఈ విషయంపై రెండు మూడు దేశాలతో సంప్రదింపులు కొనసాగుతున్నాయని శ్రీ భక్తదర్శన్ ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి అన్నారు అయితే ఆ దేశాల పేర్లను వెల్లడించడానికి మాత్రం ఆయన నిరాకరించారు.

ఈ సమయంలో ప్రధాని నెహ్రూ జోక్యంతేసుకొంటూ సమాచారంఅందజేయడం హానికరమని అన్నారు

హెలికాప్టర్ ఉత్పత్తికై రెండు ప్రైవేటు సంస్థలతో ఒప్పందం కుదుర్చుకొన్నట్టు మంత్రి రఘురామయ్య తెలిపారు. ఈ ఒప్పందంక్రింద హెలికాప్టర్ భాగాలన్నిటిని క్రమక్రమంగా దేశంలోనే ఉత్పత్తిచేయడం జరుగుతుందని ఆయన అన్నారు. హెలికాప్టర్ ఇంజనీల రెండో నిర్మాణ బాధ్యతనూ తెంగుళూరు హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్ కంపెనికి అప్పగించినట్టు ఆయన తెలిపారు

ఫ్రెంచి సంస్థతో కుదుర్చుకొన్న ఒప్పంద వివరాలను వెల్లడించడానికి ప్రభుత్వం ఒకపరి లోగడ నిరాకరించగా హెలికాప్టర్లను ఉత్పత్తిచేసే సంఖ్యా వివరాలను ప్రముఖ వార్తా పత్రిక ఆ తరువాత ప్రచురించిన విషయాన్ని శ్రీ రాజారావు గుర్తు తెచ్చారు ఈ విధంగా రహస్యం వెలడికాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఏమి దర్యాప్తు గైకొన్నదో తెలుసుకో గోరుతున్నానని ఆయన అన్నారు.

వివరాలు వెల్లడించక పోవడం అవసరమని భావించక పోవడం ప్రభుత్వానికి సంబంధించినంతవరకూ వెల్లడిచేయదని శ్రీ రఘురామయ్య అన్నారు.

ఈ విషయంలో ప్రధాని జోక్యం చేసుకొంటూ ప్రభుత్వం అధికారప్రకటన చేయడానికి దురదృష్టవశాత్తు వివరాలు బయటకు పొక్కడానికి తేడా ఉన్నదని ఆయన అన్నారు. "రహస్యం బయటకు పోకుండా నివారించడానికి కఠినచర్యలు గా కొనాలని మేము సంకల్పించాము" ఇక్కడకాని లేక ఇతర దేశాలలోగాని అది జరగాలి కాని ప్రభుత్వం అధికార ప్రకటన చేయడానికి చాలా తేడాఉన్నది" అని ప్రధాని అన్నారు.

[రేపటి తరువాయి]

పిలకత్తాకం పెనీతో కేంద్ర రాష్ట్ర మంత్రుల లాలూచీ

ఆరోపణలపై దర్యాప్తు జరుగుతున్నట్టు ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీ భగత్ వివరణ

న్యూఢిల్లీ మార్చి 18 (పి.టి.ఐ.)

ఒక కలకత్తా కంపెనీ మండి కొందరు కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు డబ్బు తీసుకున్నారన్న ఆరోపణలపై ప్రభుత్వం దర్యాప్తు జరుపుతున్నదని ఆర్థిక శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ శ్రీ రాజ్యసభ సభ్యుడు శ్రీ దయాభాయి పటేలు ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పడించారు.

ఈ ఆరోపణలపై విచారణ సాగుతున్నట్టు ప్రధాని ఇదివరకే తెలియజేశారని, అంతకు మిక్కిలి తాను చెప్పగలిగిందేమీ లేదని ఆయన అన్నారు.

కలకత్తాలో మేంగనీసు వ్యాపారం చేసున్న ఒక వ్యాపారసంస్థ పిరాజీద్దీన్ అండ్ కో విదేశ మారకద్రవ్య నిబంధనలను అతిక్రమించిన కారణంగా ఆస్తి లెక్కలను వ్యవహారాలను పరిశీలించడం జరిగిందా? అని శ్రీ పటేల్ ప్రశ్నించారు.

1959 డిసెంబరు మాసంలో ఈ సంస్థ ఆవరణలో కొన్ని తనిఖీలు కలకత్తా కస్టమ్స్ అధికారులకు జేజిక్కాయి ఆ తనిఖీలన్ని వారు చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు కస్టడీలో భద్రపరచారు. ఆ సంస్థవారు విదేశీ మారకద్రవ్య నిబంధన లేమైనా అతిక్రమించారా విచారించాలని ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కోరారు. కాని కోర్టు ఆ తనిఖీలను ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరుకు అప్పగించడానికి నిరాకరించింది. అప్పటి నుండి ఈ కేసు విచారణలో అంతగా అభివృద్ధి జరుగలేదు.-అని శ్రీ భగత్ వివరించారు.

శ్రీ పటేల్:- ఈ సంస్థకు చెందిన డబ్బు ఎంతో కేంద్ర రాష్ట్రమంత్రులతోనవా చాలామంది పెద్దమనుషులకు చెల్లుబడి జరిగినట్టు సంస్థ కాగితాలు పత్రంలోఉన్న మాట వాస్తవమేనా

శ్రీ భగత్:- అట్టి ఆరోపణను బహిరంగానే చేయడం జరిగింది. దర్యాప్తు పూర్తి కాకుండా చేసేంచేప్పే స్థితిలో లేను.

శ్రీ వి. వి. బాబాయి:- ఈ వ్యవహారాన్నంతా ఎక్కడికక్కడ సర్దుబాటు చేయడానికి యూరోపు వెళ్ళడానికి శ్రీ పిరాజుద్దీన్ ప్రయత్నించాడు మరి యూరప్ వెళ్ళిపోవడానికి ఆయనకు ప్రభుత్వం అనుమతి నిచ్చిందా? శ్రీ భగత్:- వ్యవహారాన్ని సర్దుబాటు చేయడానికి ఆయనకు మేం దేశం నుండి వెళ్ళిపోవడానికి అనుమతి నివ్వం అందరు పారిశ్రామికులకీ స్తున్నట్టే ఏదైనా సమంజసమైన వ్యాపారం సంబంధమైన అవసరంపైన వెళ్ళదలచినట్లయితే అనుమతి నిస్తాం. ఇట్టి వ్యవహారాన్ని సరుబాటు చేయడం సంఘ వ్యతిరేక చర్య.

శ్రీ వి డి మిశ్ర:-కాకా పుస్తకాలలో మంత్రులకు డబ్బు అందినట్టు ఉందంటున్నారు. మరి ఆ విషయం నిజమైనదీ కానిదీ మంత్రుల వేమైనా విచారించారా?

శ్రీ భగత్:- కాకా పుస్తకాలు నేను చూడలేదు ఆరోపణలు చేశారు. మేం దర్యాప్తు సాగిస్తున్నాం.

శ్రీ దయాభాయి పటేల్:- ఒరిస్సా ముఖ్యమంత్రి విదేశాలకు వెళ్లిన సమయంలో శ్రీ పిరాజుద్దీన్ కూడా యూరప్‌కు వెళ్లడానికి ప్రయత్నించడం జరిగింది. అదేసమయంలో ఆయన యూరప్ పర్యటనకు ప్రయత్నించడంలో ఏమైనా విశేషముందంటారా?

శ్రీ భగత్:- వ్యక్తులపై వేసే అభాండాలకు నేను సమాధానం చెప్పజాలను. శ్రీ వి. యం. పోద్దార్:- దర్యాప్తు సాగించడానికి సౌలభ్యం కోసం చీఫ్ ప్రెసిడెన్సీ మెజిస్ట్రేటు వద్దనున్న కాగితాల నకళ్లు తీసుకొనే యోచన ఉందా?

శ్రీ భగత్:- ఈ విషయాలూ పరిశీలనలో ఉన్నాయి. ఇంకా దర్యాప్తు సాగుతుంది

శ్రీ నిరేన్ ఘోష్:- శ్రీ పిరాజుద్దీన్ శ్రీ వి. సత్యనాయక్‌కు పదిలక్షలు ఇచ్చినట్టు మళ్ళీ ఆడబ్బు వాపసుఇవ్వడమో లేదా ఆడబ్బుపై వడ్డీ చెల్లించడమో జరుగనట్టు పత్రికలలో వచ్చిన వార్తలను మంత్రి చూశారా?

శ్రీ భగత్:- నేనా వార్తలు చూడలేదు. గౌరవ సభ్యులు ఆరోపణ చేసినట్టుగానే కొన్ని పత్రికలుకూడా ఆరోపించాయి వాటన్నిటిపై ప్రభుత్వం విచారణ జరుపుతున్నది

శ్రీ యం పి. భార్గవా ఈ కలకత్తా కంపెనీ పైన పన్నుల ఎగవేత నేరం పైన కూడా కేసు పెట్టబడుతున్న సంగతి నిజమేనా?

జనవాణి

జోగిపేటలో ఆక్టాయి

అయ్యా!

మెదక్ జిలాలో వెనుకబడిన ప్రాంతమనగా అందులో ఇందోల్ తాలూకా అర్థికంగా నీటివనరుల సౌకర్యం. వ్యాపార పంటలదృష్ట్యా చాలా వెనుకబడినది జోగిపేట మార్కెటుకు చుట్టుపట్ల మనూరు 20 మైళ్ళనుండి వస్తువులు రాబడిఉండి మార్కెటు దినదినానికి వృద్ధి యై రైతులకు సౌకర్యంగాఉన్నది. కొన్ని కేలల్రతమే నూతనంగా అధికారంలోకివచ్చిన పురపాలక సంఘంవారు మార్కెటుకు వస్తే సరకులపై అత్యధికంగా (రాజధానియైన ఎ క్లాస్ నగరంగా మారుతున్న హైదరాబాద్‌లో ఉన్నతీరు) గరిష్ట ప్రమాణంలో ఆక్టాయి విధించారు. నగరానికి కేవలం వ్యాపారస్తులు మాత్రమే వస్తువులు కొనిపోవుదురు ఆఖర్చులన్నియుపోగానే ఖరీదు చేసినవారు కాబట్టి నష్టం వుండదుగాని ఇక్కడి మార్కెట్టుకు కేవలం వ్యవసాయస్థులు మాత్రమే సరుకులు తెచ్చుచుందురు. వ్యవసాయస్థులపై ఈ పాటికే పెన్ను విరిగి నన్నులనడినదేగాక. రక్షణనిధి, పొదుపుపథకం. ప్రభుత్వ రుణాలు, అధికారుల ముడుపులతో అష్టకష్టాలు పడగా వ్యవసాయ సంబంధ ఖర్చులు ఎక్కువై వంటకాలుండి తగిన కారణంగా అప్పులపాలై అల్లాడుతున్నారు. ఆ వండిన కొంతవర్కు దళారీలకు అమ్మక మార్కెటుకు తెస్తామనిఅంటే ఇక్కడ బస్తా 1 కి: 31 వయాపైనలు చుంగిలెక్స్ విధించారు. గత కమిటీకి వారు బస్తా 1 కి 12 వయాపైనలు తీర్మానించగా వీరుకొన్ని అడుగుల ముందుకువేసి అభివృద్ధి కాంక్షులమని అనుకొనుచున్నారు. ఆదాయం అభివృద్ధి దశలోవున్న నిజాంబాద్ నగరంలో బస్తా 1 కి: 5 వయాపైనలు అక్కాయి ఉండగా అన్నివిధాలా వెనుకబడిన ఈ ప్రాంత ప్రజలపై ఈ గరిష్ఠపన్ను సహించరానిది. ఈపన్నుకు భయపడి ప్రజలు సరుకులు మార్కెటుకు తేకుండా పనిమధ్యదళారీలకు అమ్ముకొన్నచో వ్యవసాయస్థులు దోపిడికి గురి అవుతేగాక మార్కెటు దెబ్బతిని జోగిపేట అభివృద్ధి కుంటుపడి మార్కెటు వ్యాపారంపై ఆధారపడిన వందలాది గుమాస్తాలు, హమాలీలు, కూలీలు, తదితరుల జీవనవిధికి పరోక్షంగా దెబ్బతగులును. వ్యాపారానికి గొడ్డలిపెట్టుగా పరిణమించును. ఈ గరిష్ట ట్యాక్సువిధింపులకు కనివరేటుకు తగ్గించాలని స్థానిక ప్రజలు, వ్యాపారస్థులు చుట్టుపట్ల ప్రజలు విజ్ఞప్తులు పంపుచు ఈ అన్యాయికి అడ్డుకట్ట వేయుచు ఆందోళన పత్రికలందు. కొత్తగా ఎన్నికైన పురపాలక సంఘ సభ్యులు అధికసంఖ్యలో వ్యవసాయస్థులే యుండి ప్రతిపక్షంవారు ఎంత వాదించినను సమ్మతించక నిర్ణయం తీసుకున్నందుకు మీద ప్రజలు వ్యవసాయస్థులు చాల అసమ్మతి వ్యక్తపరుచుచున్నారు. కాన ఉదారంగా ఆలోచించి పునఃపరిశీలించి ప్రత్యామ్నాయంగానాక సమస్యపై చర్చించి న్యాయమైన విధంగా ప్రజలపై భారం పడకుండా తీయగలరని పురపాలక సంఘాన్ని కోరుతున్నాం.

జోగిపేట ఒక రైతు.

గుంటూరు జిల్లాలో రోడ్ల పరిస్థితి

అయ్యా,

గుంటూరు జిల్లాలోని రోడ్లు అనేక ప్రాంతాలలో చాలా వరకు పాడయిపోయినందువల్ల రోడు రవాణా కార్పొరేషనువారు తాము బస్సులను ఎంతగా సజావుగానికి నడుపుదామన్నా వీలులేకపోతున్నదని, అంతేగాక, ఈ రహదార్ల మీద నడపటంవల్ల చాలా తొందరాలంలోనే ఎంతకొత్త బస్సులయినా పాడయిపోతున్నవని, ఈరోడ్ల పరిస్థితి మెరుగయి తేనప్ప బస్సురవాణా సుఖవదంగా ఉండజాలదని కార్పొరేషన్‌కు చెందిన అధికారులు చెబుతున్నారు.

తెనాలి-బాపట్ల రోడ్డు పరుచూరు-చీరాలరోడ్డు, గుంటూరు - తెనాలి రోడ్లు గుంటూరు - నిడుబ్రోలు చాలా దెబ్బతిని పోయినవి. ఇలాంటివి మాగాణి ప్రాంతంలోనే చాలా ఉంటే ఇక మెట్టప్రాంతాల విషయం చెప్పనే అవసరం లేదు

పదవీ వ్యామోహం మీద ఉన్నంత శ్రద్ధ ప్రజాసేవ-నిష్కలంకమైన ప్రజాసేవ మీద ఉన్నటయితే, ఒక్క కాంగ్రెసు వాదులేగాక అన్నిరాజకీయ పక్షాలకు చెందిన ప్రజలు పాలనలో ఉన్న ప్రభుత్వానికి అండదండలై నిలుపారు మనం ఆదర్శంగా ఉండి ఇతరులకు ఆదర్శంగా ఉండమని ప్రచారం చేయటంలో అర్థం ఉన్నదిగాని వారొక విధంగా అయితే మనం అత్మవంచకులమే అవుతాం మనం ఏ పనిచేసినా తిరిగి మనం ఎన్నికలలో గెలవటంగా ఉండాలి. ప్రజాభిమానాన్ని చూరగొనేటట్లుగా ఉండాలి ఏదయి నప్పటికి, పాలనలో ఉన్న పెద్దలు గుంటూరు జిల్లాలోని రోడ్ల అన్నింటి విషయం తగిన శ్రద్ధ తీసికొని వానిని చాలుచేయాలని అర్థిస్తున్నాను నక్కలని రోడ్ల విదు పాయ మయినా [illegible]

పి. వి ప్రసాదరావు.
గుంటూరు

విద్యుత్ చక్రవర్తి

ఉపన్యాస కేసరులు: కామత్ గారి సూచన

గత వారం పార్లమెంటులో ఒక సూచన వచ్చింది శ్రీ హెచ్. వి. కామత్ "పార్లమెంటులో మా బయటా జరుగుతున్న ఉపన్యాసములపై పన్ను వెయ్యకూడదా?" అని సూచించారు ఈ ప్రశ్న అనేక వింతవ్యాఖ్యానములకు తావిచ్చినట్టుంది. నిజం మరి ప్రతి సంవత్సరం ఏదో ఒక అత్యవసర పరిస్థితి పేరుతో వరుసన పన్నులు పెంచుకుంటూ పోవడంగాని అని మొయ్యలేక మోసుకుంటున్న జనాన్ని హేళనచెయ్యనో అన్నట్లు పన్నుల తరబడి ఉపన్యాసములు అది కూడా కొత్త పన్నులు చెల్లించవలసిన అగత్యంపై మాగేసుంటే జనానికి పన్నుల భారంకన్నా-యీ పన్నుల కొలది మాటలు బోరింగయి పోతున్నాయి.

భారత దేశంలో చిన్న పెద్దకలపి మూడు వందల మందిమంత్రులున్నారు. వగటున యీమంత్రులు ఒక్కొక్కరూ రోజుకి రెండు గంట

యూనివర్సిటీ పరీక్షలలో ఉత్తీర్ణుల శాతం తగ్గుదల

పరిశీలనకై కమిటీ నియమించాలని అసెంబ్లీలో శ్రీ తెన్నేటి ప్రభృతుల సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 18

ఆంధ్రా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలలో వివిధ పరీక్షలలో ఉత్తీర్ణత శాతం అతితక్కువ స్థాయిలో ఉండటం పట్ల రాష్ట్ర అసెంబ్లీలో నేడు పలువురు సభ్యులు తీవ్ర ఆందోళనను వ్యక్తం చేసారు.

విద్యా ప్రమాణాలస్థాయి పెంచడాన్ని ఆశిస్తేందుకు తగుచర్యలను ప్రభుత్వానికి యూనివర్సిటీలకు సూచించే నిమిత్తం పరిశీలించి సంస్థానాన్ని నియమించవలసిందిగా శ్రీ తెన్నేటి విశ్వనాథం తదితర సభ్యులు సూచించారు.

రాష్ట్రంలోని మూడు యూనివర్సిటీలలోను ఒకే విద్యా ప్రమాణాలుండేటుగా చూడాలి అని కూడా సభ్యులు సూచించారు.

ఈ సమస్యను ప్రభుత్వం ఎప్పటికప్పుడు అత్యంతగా పరిశీలిస్తూనే ఉన్నదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి తర్వాత జోక్యం చేసుకుని అన్నారు.

సభ్యులు కోరినట్లు ప్రభుత్వం పరిశీలన సంస్థాన్ని నియమించే విషయం యోచించగలమని ముఖ్యమంత్రి అన్నారు. యూనివర్సిటీలు స్వయం నిర్వహణాధికార ప్రతిపత్తిగల సంస్థలని విద్యా ప్రమాణాలను అవి నిర్ణయించుకోవలసి ఉన్నదనే విషయం దృష్టిలో ఉంచుకోవలసిందిగా శ్రీ సంజీవ రెడ్డి సభ్యులను కోరారు.

అంతకుముందు సభ్యులడిగిన అనుబంధ ప్రశ్నావరంపరకు సమాధానం చెబుతూ ఈ మూడుయూనివర్సిటీలు వైస్ ఛాన్సలర్లు సభ్యులుగా కలిగి స్థాయిసమానాన్ని ఏర్పాటు సంస్థాన్ని ఏర్పాటు చేసుకొన్నాయని అ కమిటీ పనితీరు వేతనాలు అరికి సమస్త అందరికి అన్ని కళల వివిధాంశాలను చర్చిస్తూ ఉంటుందని విద్యామంత్రి వివరించారు.

ఈ స్థాయి సంస్థ మేళాక అఖిల భారత ప్రాతిపదికపై విద్యా ప్రమాణాలనువిర్ణయించేఅంతర్విశ్వవిద్యాలయలోరు కూడా ఉన్నదని అయిన పేర్కొన్నారు.

శ్రీ అంతో నిరెడ్డి ప్రశ్నకు సమాధానమిచ్చారు.

ముస్సిపాలిటీల యాజమాన్యంలోని పాఠశాలలలో కూడ కొత్తస్కేళ్ళను అమలు పరచవలసినదని ఆనవరి 18వ తేదిన ఉత్తర్వు చేసినట్టు అయిన అన్నారు.

కోర్కెల సాధనకు నిరాహార దీక్ష పూనవచ్చునా?

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు మార్చి 18

తన ఇబ్బందులను వెళ్ళబుచ్చుకోవడానికి ఏ వ్యక్తి అయినా నిరశనదీక్ష పూనవచ్చునా? అన్న విషయం పై శాసన సభలో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో ఆసక్తికరమైన చర్చ జరిగింది.

సీనియారిటీ పాధించే ఉద్దేశ్యంతో శాసన వ్యక్తికూడా నిరాహారదీక్షలు ప్రారంభించడం ప్రజాస్వామ్యంలో హానికరం కాదన్నదే ప్రభుత్వ విధానమని ఎక్సైజ్‌మంత్రి శ్రీ కె. ఆర్. అప్పారావు చెప్పగా పలువురు సభ్యులు సభ్యులు ఇదొక పాశ్చాత్య పద్ధతి అనిదీనిని శాసించాలని కోరారు.

పార్టీ పక్షాన్ని పాడుపార్టీ చుట్టుకోవడంలోనూ నిరశన ప్రదర్శనలు ప్రారంభించడం ఉపకరించాయని శ్రీ కాసిరాజు గోపాలకృష్ణయ్యగుర్తు తెచ్చారు.

కొంతమంది వ్యక్తులు తమ కోర్కెలు తీర్చుకోవడంకొరకు నిరశన ప్రదర్శనలు పూనుకోవడాన్ని అనుమతించడం సాంప్రదాయం కాదని శ్రీ అప్పారావు అన్నారు. విదేశ పాలనలో వ్యక్తి స్వాతంత్ర్యం లేనందువల్ల ఆందోళన చర్యలను పూనుకోవలసి ఉండేదని అయిన అన్నారు. కాని నేడు ఎవరైనా తమ కష్టాలను చెప్పుకోవడానికి శాసన సభలో అనేక వేదికలు ఉన్నాయని అయిన అన్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం అడిగినప్పుల్లు కాలో వ్యక్తి ప్రశ్నకు ఇంతకుపూర్వం సమాధానమిస్తూ మండవల్లి గ్రామంలో ప్రజల్లో భాద్యతగుర్తుస్తూ నిరశన వ్రతంపూనవలసిన్నారు. నేడు దుకాణాల కార్యకళాపాలపట్ల, కొన్ని సంస్థాయితీ పద్ధతులపట్ల తమఅసమ్మతి వ్యక్తపరచేందుకై అయిన నిరశన వ్రతం జరిపారని మంత్రి అన్నారు.

అయిన ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తున్నదువల్ల పోలీసులు అరెస్టు చేసినట్లు సంతంగా ఆహార మిస్తున్నారని అయిన అన్నారు. మంచిలీ పట్టం ప్రభుత్వ అనుమతితో యిప్పుడు విచారణంగా అయిన కోలుకొంటు న్నారని అయిన అన్నారు

అసెంబ్లీలో పరిశ్రమలశాఖ పద్దుల ప్రతిపాదన

(1వ పేజీ తరువాయి)

అభిప్రాయంతో గౌరవ సభ్యులు ఏకీభవించగలరని నా విశ్వాసం. ముఖ్యంగా ప్రస్తుతం మన దేశంలో నిర్వహిస్తున్న అవాంతర పరిస్థితి దృష్ట్యా రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి కొరకు మనం ఇంత కన్నా ఎక్కువ నిధులను సమకూర్చుకోలేమన్న విషయాన్ని గౌరవ సభ్యులు గుర్తిస్తారని విశ్వసిస్తున్నాను. మనం ఈ మొత్తాన్ని ఎలా వినియోగించుకోదలచిందీ వివరించడానికి ముందు 1963-64 లో పరిశ్రమల శాఖ కార్యక్రమాలకు మూలమైన విధానాన్ని గురించి వివరిస్తాను. మన రాష్ట్రాన్ని శీఘ్రగతిని పారిశ్రామికవంతం చేయడం పట్ల గౌరవ సభ్యులు ఎంత శ్రద్ధా కలుగు చూపుతున్నారో ప్రభుత్వము కూడా అట్టి శ్రద్ధాసక్తులనే చూపుతున్నదని ఈ లక్ష్యసాధనలో ఎంత మాత్రం అశ్రద్ధ చేయబోమని సభవారికి హామీ ఇస్తున్నాను.

అయితే గత సంవత్సరం మనం ఎంత తీవ్రంగా కృషి చేసినప్పటికీ రాష్ట్ర పారిశ్రామిక ప్రగతి మందగించినదని తగ్గా సాధించలేకపోయామని ఈ సందర్భంలో అంగీకరిస్తున్నాను. ప్రస్తుత అవాంతర పరిస్థితి మూలంగా ప్రణాళికలో పరిశ్రమలకోసం చేసిన కేటాయింపును కొంగా తగ్గించవలసి రావడమే అందుకు ముఖ్య కారణం. అయితే 1968-64లో రాష్ట్ర పారిశ్రామిక కేంద్రకోసం మనకు లభ్యమయ్యే నిధులు పరిమితంగా ఉన్నప్పటికీ మరింత పటిష్టమైన చర్యలు తీసుకోడానికి కృతనిశ్చయమై ఉన్నాం. ఈ విషయంలో మనం అప్పుడే ఎన్నో ముఖ్యమైన చర్యలు తీసుకున్నామని తెలిపినప్పుడు గౌరవ సభ్యులు హర్షధ్వనులు చేశారు.

పట్టు చెరువులో అనుబంధ పరిశ్రమలు

మన రాష్ట్రంలో రష్యా వారి సహకారంతో సింథటిక్ డ్రగ్స్ ఫ్యాక్టరీ, కోకో సోవేకియా వారి సహకారంతో భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ, పెద్ద తరహా కేంద్ర ప్రాజెక్టులు నెలకొల్పబడుతున్న సంగతి సభవారికి తెలుసు సింథటిక్ డ్రగ్స్ ప్రాజెక్టుకు పదికోట్ల రూపాయలపైగానూ, భారీ విద్యుత్ పరికరాల ప్రాజెక్టు నిర్మాణం గురించి త్వరలో అంగీకారం సంగతి సభవారికి తెలిపే వుంటుంది నన్ను ముఖ్యమంత్రిగారు ఆదివరకే సభవారికి హామీఇచ్చినట్టు కేంద్రదక్కు భారీ పరిశ్రమల మంత్రి ఇటీవల మనరాష్ట్రాన్ని సందర్శించిన పిదట ఇందేవోల్స్ తొలగిపోయాయి

ఈ కేంద్ర ప్రాజెక్టులు రెండూ మన రాష్ట్రంలో అనేకమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడమేగాక ఎన్నో అనుబంధ పరిశ్రమలను స్థాపించడానికి కూడా తోడ్పడగలవని ఆశించవచ్చు తున్నది. ఈ అనుబంధ పరిశ్రమల జాబితాను "పటంచెరువు"లో స్థాపించదలచిన పారిశ్రామిక క్షేత్రంలో నెలకొల్పవలసిన్నదని.

టూర్స్ పర్చేజెస్ కమిటీలో వాణిజ్యశాఖ డైరెక్టర్ కు స్థానం

ఈ చర్యలకుతోడు రాష్ట్రంలో స్థానిక పరిశ్రమల విశేషించి మధ్య తరహా, చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికి దోహదకారి కాగల పారిశ్రామిక వాతావరణాన్ని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మూలాన్వేషణ జరుపుతున్నది. స్థానిక పరిశ్రమలను ప్రోత్సహించేనిమిత్తం ఇదివరకు కొనుగోలుచేసిన మైన చర్యలు తీసుకోవడమేగాక ప్రభుత్వశాఖలు స్థానికఉత్పత్తులను కొనేటప్పుడు అనుమతించే ధరల ప్రిఫరెన్సు శాతాన్ని 5 నుంచి 10కి పెంచాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ప్రభుత్వ శాఖలు జరిపే కొనుగోళ్ల విషయంలో స్థానిక పరిశ్రమల ప్రయోజనాలను కాపాడే నిమిత్తం స్టోర్స్ పర్చేజ్ కమిటీలో వాణిజ్య పరిశ్రమల డైరెక్టరునుకూడా సభ్యునిగా చేయడం జరుగుతున్నది

కొత్త పారిశ్రామిక వేత్తలకు అనువైన సౌకర్యాలను సమకూర్చడానికి ప్రభుత్వం అప్పుడే ఉప్పల్ వద్ద 700 ఎకరాలకుపైగా భూమిని సేకరించింది కూకట్‌పల్లి వద్దగల 700 ఎకరాల ప్రభుత్వ భూమికితోడు మౌలాలీవద్ద మరో 200 ఎకరాలను కొత్త పారిశ్రామిక వేత్తలకు లభ్యం చేయాలని సంకల్పం. కాలోయే పారిశ్రామిక వేత్తలకు కావలసినంత పరిజ్ఞానాలలో సలాలను లభ్యంచేయడం కోసం స్వయంగాగాని, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థద్వారాగాని ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమల అభివృద్ధి సంస్థద్వారాగాని ప్రతిజిల్లాలోను విస్తారంగా భూములను సేకరించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

విద్యుచ్ఛక్తి సౌకర్యాలు

రాష్ట్రంలో కాకాలిక విద్యుత్ కొరత మూలంగా పరిశ్రమల అభివృద్ధిని కుంటుపడనీయ కోమని హామీయిస్తున్నాను. వివిధ పారిశ్రామిక క్షేత్రాలలో నెలకొల్పబడిన యూనిట్లు విద్యుచ్ఛక్తి కనెక్షన్ల కోసం పెట్టుకున్న

(మిగతా 6వ పేజీలో)

'గ్నాట్ విమానాల ఉత్పత్తిలో లోపాలు ఉన్నమాట వాస్తవమే'

లోక్‌సభలో రక్షణ ఉత్పత్తి మంత్రి ఒప్పుకోలు

న్యూఢిల్లీ, మార్చి 18 (పి.టి.ఐ.)

హిందూస్థాన్ ఏయిర్ క్రాఫ్ట్ సంస్థలో గ్నాట్ యుద్ధవిమానాల ఉత్పత్తి పాత్రకు వెనుకబడినదనడం వాస్తవం కాదని రక్షణ ఉత్పత్తిమంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడు లోక్‌సభలో ఖండించారు.

శ్రీ పి. వి. నారసింహారావుకు సమాధానమిస్తూ శ్రీ రఘురామయ్య పై విధంగా అన్నారు.

గ్నాట్ యుద్ధవిమానాలను పెక్కింటిని ఈ సంస్థలో ఉత్పత్తిచేసి భారత వైమానిక దళానికి సరఫరా చేసినదని ఆయన అన్నారు. ఇంకా పెక్కింటి విడిభాగాలను కూర్చుతున్నారనికూడా ఆయన అన్నారు అయితే కొన్నిలోపాలు కనిపించినమాట వాస్తవమేనని ఆయన ఒప్పుకొన్నారు "వాటిని సవరించడానికి యత్నిస్తున్నాము" అని ఆయన అన్నారు. లోపాలు ఉన్నదనే విషయం అత్యున్నత స్థాయిలో సంకేతిక పరిశీలన జరుగుతున్నదని ఆయన అన్నారు.

గ్నాట్ విడిభాగాలు 45 శాతం మరి 70 శాతం వరకూ దశలలోనే ఉత్పత్తి అవుతున్నాయని శ్రీ డి. ఎస్. తివారి ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు

అమెరికా భూభాగాన్ని రష్యా విమానాలు అతిక్రమణ

మిలీ బాకీ, మార్చి 18 (పి.పి.)

రష్యా విమానాలు గత కొద్దిరోజులుగా అలాస్కా కెనడాపై విహరిస్తున్నాయని క్యూబాకుండి రష్యా మిగ్ విమానాలు ప్లారిడాపై తిరుగుతున్నాయని ఇద్దరు విస్కాన్సిన్ కాంగ్రెస్ సభ్యులు అన్నారు.

గత కొద్ది సంవత్సరాలుగా అమెరికా పరిహద్దులఅతిక్రమణ జరుగుతున్న నిదర్శనమోగాక ప్రతినిధి క్లిమెంట్ జర్మాకీ రెవరి కన్ ప్రతినిధి మెల్విన్ లేర్డ్ అన్నట్టు మిలీ బాకీ పత్రిక పేర్కొన్నది.

ఈ ప్రయాణాలవల్ల రష్యాకు తెల్ల పట్టు పెనెటర్ హెచ్.కె. బూవర్ తెలిపారు.

సభ్యులెవరి పట్ల ఎటువంటి విచక్షణ చూపడం లేదు

అసెంబ్లీలో స్పీకర్ స్పష్టీకరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 18

అసెంబ్లీలో అన్ని పక్షాల పట్ల డిప్యూటీ స్పీకరు, తాను తార్కమైనంత వరకు న్యాయంగా వ్యవహరిస్తున్నామని స్పీకర్ శ్రీ వి. వి. సుబ్బారెడ్డి నేడు అన్నారు. ఒక సభ్యునికి మరో సభ్యునికి మధ్య తాము ఎటువంటి విచక్షణ చూపడం లేదన్నారు

యు. డి. ఎఫ్ నాయకుడు శ్రీ కె. వి. నారాయణరెడ్డి అనుబంధ ప్రశ్న లడగటానికి సమయమివ్వడంలో స్పీకర్ సభ్యులందరపట్ల ఒకే విధంగా వ్యవహరించలేదని అన్నప్పుడు స్పీకర్ పై విధంగా అన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె. ఎల్. నరసింహారావు స్పీకర్ తమవైపు చూడటం లేదని అకారణంగా అనుబంధ ప్రశ్నలడగటానికి తమకు అవకాశం చెక్కడం లేదని ఫిర్యాదు చేసినప్పుడు శ్రీ కె. వి. నారాయణరెడ్డి పై వ్యాఖ్యచేశారు.

శ్రీ నారాయణరెడ్డి చేంబర్‌లో కూడా విచక్షణ జరుగుతున్నట్లు తమ దృష్టికి తెచ్చారని తెలుపుతూ స్పీకర్ తమ కాని, డిప్యూటీ స్పీకర్ కుగాని ఎవరిపట్ల విచక్షణ చూపే ఉద్దేశ్యం ఎంతమాత్రం లేదని అన్నారు. "శ్రీ నారాయణరెడ్డి అలా అనడం విచారకరం" అని స్పీకర్ అన్నారు

రూర్కేలా ఫ్యాక్టరీ ఉత్పత్తిలో కొత్త రికార్డు

రూర్కేలా, మార్చి (పి.టి.ఐ.)

రూర్కేలా ఉక్కు కర్మాగారం కరిగించే విభాగం ఉత్పత్తిలో మరో రికార్డు స్థాపించిందని అధికారికంగా తెలియవచ్చింది.

నిన్నటి రోజున 24 గంటలకాలంలో ఈ విభాగం 3146 టన్నుల ఉక్కు ఉత్పత్తి చేసింది.

రాష్ట్రంలో మూడు దుక్కు ఇనుము ఫ్యాక్టరీల స్థాపనకు లైసెన్సులు

కేంద్రం మంజూరు చేసినటు అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు మార్చి 18.

రాష్ట్రంలో మూడు దుక్కు ఇనుము కర్మాగారాలను నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం లైసెన్సును మంజూరు చేసినట్టు ముఖ్యమంత్రి నేడు అసెంబ్లీలో తెలిపారు.

అసెంబ్లీలో నేడు ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి పై విషయం తెలిపారు.

ఒక్కొక్క కర్మాగారం ఉత్పాదక శక్తి లక్ష టన్నులు ఉంటుందని అయిన అన్నారు.

కరింగ ఇండస్ట్రీస్‌కు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్‌కు ఎ. వి. సి. కంపెనికి ఈ లైసెన్సులు మంజూరు చేసినట్టు ముఖ్యమంత్రి తెలిపారు

ఈ కర్మాగారాలను ఎక్కడ నెలకొల్పాలనే విషయం ఉత్పాదకశక్తి పైన లైసెన్సులు మంజూరు చేసేటప్పుడే కేంద్రం కొన్ని షరతులు విధించినదని అయిన అన్నారు స్వాంజి ఇనుము ఉత్పత్తి చేయాలని ఎ. సి. సి. సంకల్పించినదని అయిన అన్నారు

ఈ పరిశ్రమలకు అవసరమైన విద్యుత్శక్తి ని ప్రభుత్వం సరఫరా చేస్తుందని ఈ విషయంలో యేర్పాట్లు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి అన్నారు

చిన్న వర్తకులపై అమ్మకం పన్ను

ఒకేచోట పన్ను చెల్లించవలసిన వస్తువులు కాక మామూలువస్తువులపై వ్యాపారం చేసే చిన్న దుకాణాలు బంకుల వారిని అమ్మకం పన్నుచట్టం క్రింద నిర్బంధంగా రిజిస్టరు చేయించుకోవాలనే నిబంధనవుండి మినహాయించడం జరిగినదని శ్రీ పి. రాజగోపాల నాయుడు ప్రశ్నకు ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి సమాధానమిచ్చారు

అయితే వార్షికంవత్సర వ్యాపారం రు. 7,500ల కంటె తక్కువఉండాలని అయిన అన్నారు

ఒకేచోట పన్ను చెల్లించే వస్తువులపై వ్యాపారం చేసే వర్తకులను మాత్రం యీ మినహాయింపు సౌకర్యం కల్పించలేదని అయిన అన్నారు. పెక్కుచోట్ల పన్ను చెల్లించవలసిన వస్తువులను మినహాయించినందువల్ల నష్టంలేదని అయిన అన్నారు. కాని ఒకేచోట పన్ను చెల్లించ వలసిన వస్తువులకు ఈ మినహాయింపు ఇస్తే ప్రభుత్వానికి నష్టమనీ, అందువల్ల ఆ వస్తువుల వ్యాపారస్తులవిషయంలో రిజిస్టేషన్ నిర్బంధం చేయడం జరిగినదని అయిన వివరించారు.

స్థానిక సంస్థల టీచర్లకు నూతన స్కేళ్ళు

కరువు భత్యాన్ని విలేనం చేసిన వేతన స్కేళ్ళను 1931 సవంబరు మొదటినుండి జిల్లాపరిషత్ సంస్థాయితీసమితి పాఠశాలలలో అమలు పరచాలని ఉత్తర్వులిచ్చినట్టు శ్రీ సి. బాలిరెడ్డి ప్రశ్నకు విద్యామంత్రి సమాధానమిచ్చారు

రక్షణ పరిశ్రమలలో భాగంగా ఉక్కు కర్మాగారం

ప్రతిపాదనపై పునః పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 18 (పి.టి.ఐ.)

రక్షణసంబంధిత దృష్ట్యా రక్షణ పరిశ్రమలలో భాగంగా మిశ్రమలోహాల కర్మాగారాన్ని ఉక్కు కర్మాగారాన్ని స్థాపించాలని ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన విషయాన్ని మారిన పరిస్థితుల దృష్ట్యా పునః పరిశీలిస్తున్నట్టు రక్షణ పరిశ్రమల ఉత్పత్తి శాఖా మంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడు లోక్‌సభలో శ్రీ ఎస్. ఎమ్. బెనర్జికి చెప్పారు. త్వరలో నిర్ణయం గైకొనబడున్నట్టు మంత్రి ఆశాభావం వ్యక్తపరచారు

నల్లగొండ జిల్లాలో పాఠశాలల భవనాల నిర్మాణానికి రు.4 లక్షలు

నల్లగొండ, మార్చి 18 (ఎ.ఎస్.ఎస్.)

నల్లగొండ జిల్లాలో ఉన్నత మాధ్యమిక పాఠశాలల భవనాలనిర్మించేందుకు తెలంగాణా ప్రాంతీయసంఘం నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేసినదని జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఆ.ఎస్. రెడ్డి విద్యాస్థాయి కమిటిసమావేశంలో తెలిపారు.

35 శాతం ప్రజలిచ్చే విధానం ప్రాథమిక పరిధిపై ఈ భవనాలు నిర్మితమవుతాయి.

అసెంబ్లీలో పరిశ్రమలశాఖ పద్దుల ప్రతిపాదన

(1వ పేజీ తరువాయి)

అభిప్రాయంతో గౌరవ సభ్యులు ఏకీభవించగలరని నా విశ్వాసం. ముఖ్యంగా ప్రస్తుతం మన దేశంలో నిర్వహిస్తున్న అవాంతర పరిస్థితి దృష్ట్యా రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి కొరకు మనం ఇంతకన్నా ఎక్కువ నిధులను సమకూర్చుకోలేమన్న విషయాన్ని గౌరవ సభ్యులు గుర్తిస్తారని విశ్వసిస్తున్నాను. మనం ఈ మొత్తాన్ని ఎలా వినియోగించుకోదలచిందీ వివరించడానికి ముందు 1963-64 లో పరిశ్రమల శాఖ కార్యక్రమాలకు మూలమైన విధానాన్ని గురించి వివరిస్తాను. మన రాష్ట్రాన్ని శీఘ్రగతిని పారిశ్రామికవంతం చేయడం పట్ల గౌరవ సభ్యులు ఎంత శ్రద్ధా కలుగు చూపుతున్నారో ప్రభుత్వము కూడా అట్టి శ్రద్ధాసక్తులనే చూపుతున్నదని ఈ లక్ష్యసాధనలో ఎంత మాత్రం అశ్రద్ధ చేయబోమని సభవారికి హామీ ఇస్తున్నాను.

అయితే గత సంవత్సరం మనం ఎంత తీవ్రంగా కృషి చేసినప్పటికీ రాష్ట్ర పారిశ్రామిక ప్రగతి మందగించినదని తగ్గా సాధించలేకపోయామని ఈ సందర్భంలో అంగీకరిస్తున్నాను. ప్రస్తుత అవాంతర పరిస్థితి మూలంగా ప్రణాళికలో పరిశ్రమలకోసం చేసిన కేటాయింపును కొంగా తగ్గించవలసి రావడమే అందుకు ముఖ్య కారణం అయితే 1963-64లో రాష్ట్ర పారిశ్రామిక కేంద్రకోసం మనకు లభ్యమయ్యే నిధులు పరిమితంగా ఉన్నప్పటికీ మరింత పటిష్టమైన చర్యలు తీసుకోడానికి కృతనిశ్చయమై ఉన్నాం ఈ విషయంలో మనం అప్పుడే ఎన్నో ముఖ్యమైన చర్యలు తీసుకున్నామని తెలిపినప్పుడు గౌరవ సభ్యులు హర్షధ్వనులు చేశారు.

పట్టు చెరువులో అనుబంధ పరిశ్రమలు

మన రాష్ట్రంలో రష్యా వారి సహకారంతో సింథటిక్ డ్రగ్స్ ఫ్యాక్టరీ, కోకో సోవేకియా వారి సహకారంతో భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ పెద్ద తరహా కేంద్ర ప్రాజెక్టులు నెలకొల్పబడుతున్న సంగతి సభవారికి తెలుసు సింథటిక్ డ్రగ్స్ ప్రాజెక్టుకు పదికోట్ల రూపాయలపైగానూ, భారీ విద్యుత్ పరికరాల ప్రాజెక్టు నిర్మాణం గురించి త్వరలో అంగీకారం సంగతి సభవారికి తెలిపే వుంటుంది నన్ను ముఖ్యమంత్రిగారు ఆదివరకే సభవారికి హామీఇచ్చినట్టు కేంద్రదక్కు భారీ పరిశ్రమల మంత్రి ఇటీవల మనరాష్ట్రాన్ని సందర్శించిన

తలోక మార్గాన పోతున్నట్టు కనిపిస్తున్నది.

ఈ విషయాన్ని ప్రభుత్వం అత్యవసరంగా అప్పటికప్పుడు పరిశీలిస్తున్నదని మంత్రి అన్నారు.

పరీక్షలలో ఉత్తీర్ణత శాతం ప్రైవేటు కాలేజీలలో అత్యధికం కాగా ప్రభుత్వ కళాశాలలో అతి తక్కువగా నున్నదని ప్రభుత్వ కళాశాలల్లో పిల్లలు పెద్దలోన ముసుగుట్టు కనిపిస్తున్నదని శ్రీ కె. అయ్యపురెడ్డి అన్నారు.

ప్రభుత్వ నిర్వహణలోని సంస్థలపై కొన్ని విషయాలలో ప్రైవేటు కళాశాలల్లో విద్యాబోధన మెరుగని మంత్రి ఒప్పుకొన్నారు కథలిక్ మిషన్ విద్యా సంస్థల నిర్వహణ ఉత్తమంగా ఉన్నదని కూడా మంత్రి పేర్కొన్నారు.

మంత్రి ప్రకటనవల్ల చాలా తీవ్రమైన విషయం వ్యక్తమవుతున్నదని, ప్రభుత్వ నిర్వహణలోని విద్యాసంస్థలలోని ప్రమాణాలు చాలా తక్కువ స్థాయిలో ఉండటం గురించి సమగ్ర పరిశీలన జరపాలని శ్రీ కాసిలాల్ కోరారు

క్రిస్టియన్ మిషనరీ కాలేజీలు సరిగ్గ ప్రేజీలో ఉత్తీర్ణులయిన విద్యార్థులకు, మాత్రమే చేర్చుకోవడం, మిగిలినవారు ప్రభుత్వ కాలేజీలలో చేరడం ఈ పరిస్థితి కారణమని అయిన అన్నారు.

పెద్ద పట్టణాలలో హోంగార్డు దళాల ఏర్పాటుకు నిర్ణయం

కర్నూలులో ఐ. జి. పి. ప్రకటన

కర్నూల్, మార్చి 18 (పి.టి.ఐ.)

హైదరాబాద్ వరంగల్, విశాఖపట్నం కాకినాడ విజయవాడ గుంటూరు, కర్నూల్ మున్నగు పెద్ద పట్టణాలలో హోంగార్డు దళాలను ఏర్పాటు చేయనున్నట్టు ఆంధ్రప్రదేశ్ పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ ఏ. కె. కె. నంబియార్ నేటి ఉదయం ఇక్కడ తెలిపారు.

ఇక్కడ అధికారుల, ఆవధికారుల సమావేశంలో శ్రీ నంబియార్ ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు తర్వాత ఈ పథకాన్ని గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించనున్నట్టు ఆయన తెలిపారు

హోంగార్డుల సంఖ్యను 72 వేల వరకు ఏర్పాటు చేయాలని ఉద్దేశించినట్టు నర్సింగ్‌లో శిక్షణ గరపడానికై హైదరాబాద్‌లో మహిళా విభాగాన్ని ప్రారంభించడానికి కూడా సంకల్పించినట్టు శ్రీ నంబియార్ తెలిపారు.

కర్నూల్ జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ మదూర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ హోంగార్డులు నిర్విహించవలసిన పాత్రను అత్యవసర పరిస్థితిలో వారి అవసరాన్ని వివరించారు.

బ్రిటిష్ గయానా గవర్నర్ ఇంటిపద్ద ప్రొగ్రెసివ్ పార్టీ పికెటింగ్

జార్జిటౌన్, మార్చి 18 (పి.టి.ఐ.)

గవర్నర్ సర్ గ్రీ భవనంవద్ద పికెటింగ్ జరుపుతున్న పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీ వలంటీర్లకూ పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ వలంటీర్లకూమధ్య సంఘర్షణ సంభవించినఫలితంగా పీడుగురు గాయపడ్డారు,

గవర్నర్ భవనం చుట్టుముట్టినవారిని పోలీసులు పంపివేశారు కానీ ప్రోగ్రెసివ్ పార్టీ అధ్యక్షుడు శ్రీ విండ్లీ మాత్రం పికెటింగ్ కొనసాగించారు,

ఆ అదనపు సంతృప్తిని

ఆనందించండి

లెక్స్ కొల్చండి



మీరు ఆనందిస్తారు

లెక్స్

అవి మీకు తృప్తినిస్తాయి!

20 కి 70 నయాపైసలు

ది ఇంపీరియల్ టొబాకో కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్.

LC-10 TE

కాశ్మీర్ సరిహద్దులో కాల్పుల సంఘటనలు

గత సంవత్సరం ఎక్కువైనట్లు విదేశాంగశాఖ నివేదిక వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 17 (పి.టి.ఐ.) గత సంవత్సరం కాశ్మీర్ జమ్మూ సియాల్కోట్ యుద్ధ విరమణ రేఖ పొడుగునా కాల్పులు జరిగిన సంఘటనలు చాలా ఎక్కువైపోయాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ 1962-63 సంవత్సరపు నివేదికలో తెలియజేయబడింది.

1962 డిసెంబరు మాసాంతం వరకు పాకిస్తానీ పాయుధ సైనికులు లేక వారి ఏజంట్లు కాల్పులు జరిపిన సంఘటనలు 478 1961 లో జరిగిన కాల్పుల సంఘటనలు 461.

పాకిస్తాన్‌లో అల్ప సంఖ్యాకుల పరిస్థితి అసంతృప్తికరంగా ఉందని పేర్కొంటున్నది.

తూర్పు పాకిస్తాన్‌లోని రాజషాహి, పబ్న నవఖాలీ జిల్లాలలో శీఘ్రమైన మత కల్లోలాలు జరిగాయని, అక్కడి నుండి అల్పసంఖ్యాకులు పెద్దసంఖ్యలో సంవత్సరం పొడుగునా ఇండియా ప్రాంతంలోకి వస్తూనే ఉన్నారని నివేదిక పేర్కొన్నది.

ఇండియా ప్రవేశానుమతి పత్రాలు ఇవ్వకుండా ఎంత కఠినంగా వ్యవహరించి వచ్చుటకి శాస్త్రవిజ్ఞానికి కుటుంబాలకు చెందిన సుమారు 11,000 మంది తూర్పు పాకిస్తాన్ నుండి ఇండియాలోకి ప్రవేశించారని నివేదిక పేర్కొన్నది.

ఇండియా పాకిస్తాన్ మధ్య రాజకీయాలకు ప్రవేశ నిబంధనలు సడలించడానికి ఇండియా హైకమీషన్ పాకిస్తాను కోరిందని పాకిస్తాన్ ప్రభుత్వం

రసాయనిక పదార్థాల ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం

బొంబాయి, మార్చి 17

రెండుకోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబడిన ఒక కృత్రిమ రసాయన కర్మాగారానికి మొన్న శుక్రవారం ప్రారంభోత్సవం చేశారు. దీనిలో సంవత్సరానికి 74 వంతులను అమెరికన్ వైద్య సంస్థ యిలీ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారు పెట్టుబడి పెట్టారు. ఈ ఫ్యాక్టరీ మట్కోఖర్ లో నిర్మించారు.

ఈ ఫ్యాక్టరీలో స్టిరాయిడ్లను స్టిరాయిడల్ రసాయనాలను తయారు చేస్తారు. డధుస్కోరియా వేరులతో తయారుచేసే బొమ్మలాలి. వీటిని పరిపంచానికి ఇండియా అతివనక ధరలకు సప్లయ్ చేయగలదని భావిస్తున్నారు.

గత ఒకటి రెండు దశాబ్దాలలో కనుగొనబడిన అనేక అద్భుత ఔషధాలలో స్టిరాయిడ్లతో సమానమైన రేటి లేదట. ఇంతవరకు వీటిని కొన్ని అమెరికన్ దేశాలుమాత్రమే తయారుచేస్తున్నాయి.

ఈ ఫ్యాక్టరీలోని తగినన్ని హెచ్చు భాగాలను ఇండియాలోనే తయారింపగలరు. స్టెయిన్ లెస్ స్టీలు, గాజులతో తయారు చేయవలసిన అతి కష్టమైన భాగాలను అమెరికానుంచి దిగుమతి చేశారు.

ఈ ఫ్యాక్టరీవల్ల ఇండియాకు మొత్తం మీద పాలకు 80 లక్షల రూపాయల విదేశ మారక ద్రవ్యం మిగులుతుంది. ఎగుమతుల వల్ల మరొక 90 లక్షల రూపాయల విదేశ ద్రవ్యం లభిస్తుంది ఇది పాలిపా 8000 కలో గ్రాములు స్టిరాయిడు, స్టిరాయిడ్ కరిసిన ఇతర ఔషధాలను తయారు చేస్తుంది. ఇటువంటి వాటిని ఇంత హెచ్చుగా తయారుచేయడానికి తైపెన్సు ఉన్నది మరేది లేదు.

బెర్లిన్‌లో రోదసీ పరిశోధన కేంద్రం

బాన్, మార్చి 18

మొదటి రోదసీ విజ్ఞాన రంగాధ్యక్షత పీఠం పశ్చిమ బెర్లిన్‌లోని టెక్నికల్ యూనివర్సిటీలో నెలకొల్పారు. అట్టి విద్య గరపడానికి యూరపులో ఇదే మొదటి సంస్థ. తొమ్మిదవేల మంది విద్యార్థులు గల ఈ సంస్థలో తొమ్మిది వందల మంది విదేశీ విద్యార్థులే. అనడం వలన అతి ప్రాచీన సంస్థ అగుటవలన మా ఇచ్చట స్థానించారు పైగా దీనికి అంతర్జాతీయ ప్రతిపత్తి కూడా ఉంది.

సైప్రస్ ఉపాధ్యక్షుని వీడ్కోలు సందేశం

న్యూఢిల్లీ, మార్చి 17 (పి.టి.ఐ.)

భారత దేశంలో తన పర్యటనలో తనకు జరిగిన ఆదరపత్కారాలకు సైప్రస్ ఉపాధ్యక్షుడు నిన్న ఇక్కడ తన కృతజ్ఞతను వ్యక్తం చేశారు.

స్వదేశానికి తిరిగి వెడుతున్న సందర్భంగా భారత ఉపరాష్ట్రపతికి పంపిన సందేశంలో ఆయన పై విధంగా అన్నారు.

ఆయన సందేశంలో ఇంకా యిలా ఉన్నది: "నా పర్యటన అత్యంత ఆనందకరంగా జరగడంలో మీరు కనబరచిన శ్రద్ధానక్తులకు నేను కృతజ్ఞుణ్ణి. నా పర్యటనవల్ల మన ఉభయ దేశ మైత్రి పెంపొందింది. మీకూ, భారత ప్రజలకు సకల సౌభాగ్యాలు. సుఖం చేకూరుగాక అని నా ఆకాంక్ష."

బరోడాలో అంతర్జాతీయ వైద్య కేంద్రం

ఎడింబరో నుండి డాక్టర్లరాక

న్యూఢిల్లీ, మార్చి 18

బరోడా విశ్వవిద్యాలయం ఆధ్వర్యాన ఫర్వసౌకర్యాలతో వైద్య కేంద్రమును ఏర్పాటు చేయడానికి ఎడింబరో విశ్వవిద్యాలయం ప్రపంచ ఆరోగ్య సంస్థ, గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వమూ కలిసి ఒక ప్రయోగం జరుపనున్నవి.

బరోడాకు అరు సంవత్సరాల పాటు అరుగురు ఉపాధ్యాయులను పంపించవలసి ఉన్నదని ఎడింబరో విశ్వవిద్యాలయం ప్రధానోపాధ్యాయకుడుసర్ ఎడ్వర్డ్ అప్లిబ్లిన్ చెప్పారు. జూన్‌లో ఉద్యోగంలో చేరడానికి వీలుగా మొదటిజట్టు అయిదుగురు డాక్టర్లు సభలం లో భారతదేశానికి బయలుదేరుతారు. బరోడా విశ్వవిద్యాలయం అధ్యాపకులు కూడా ఎడింబరోకు వెళ్ళవస్తారు. అంతర్జాతీయ విద్యా కేంద్రంగా నిమతిచెక్కిన ఎడింబరో విశ్వవిద్యాలయం తన సంప్రదాయానికి అనుగుణంగానే యీ పథకమును పంకల్పించినది.

భారత దేశంనుండి ఇంజనీరింగ్ పరికరాల ఎగుమతి

బ్రిటన్‌లో కృషి

లండన్, మార్చి 18

భారత దేశంలో తయారయ్యే ఇంజనీరింగ్ పరికరాలను ఎగుమతి చేసి, అనుమతి పద్ధతిలో బ్రిటిష్ పరికరములను ఇప్పటికంటే ఎక్కువ భారత దేశంలో తయారుచేయడానికి గల అవకాశాలను భారత ప్రతినిధులు కొంతమంది బ్రిటన్‌లో ఇప్పుడు పరిశీలించుతున్నారు మార్చి 18 న వీరు బ్రిటన్‌కు వచ్చారు. ఇంతకు పూర్వం ఇటలీ, జర్మనీ, బెల్జియమ, ఫ్రాన్స్‌లలో పర్యటించారు.

జాతీయ రక్షణనిధికి బొంబాయిలోని తెలుగు సంఘం విరాళం

బొంబాయి, మార్చి 18 (పి.టి.ఐ.)

బొంబాయిలోని తెలుగు సంఘం వారు 1,001 రూపాయలు జాతీయ రక్షణనిధికి విరాళంగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కన్నంగార్‌కు అందజేశారు.

ఈ సమర్పణోత్సవ సందర్భంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, చైనా దురాక్రమణను సమర్థవంతంగా ప్రతిఘటిం చేందుకు దేశరక్షణకై నిరంతరంగా ప్రజలు కృషి చేయాలని అన్నారు.

రక్షణ కార్యకలాపాలలో బొంబాయి నగరంలోని తెలుగు సంఘం చురుకుగా పనిచేస్తున్నందుకు శ్రీ కన్నంగార్ అభినందించారు.

మే నెలలో కెన్యా ఎన్నికలు

లండన్, మార్చి 18

కెన్యాకు స్వపరిపాలనాధికారాలు అప్పగించేయడానికి దోహదపడే ఎన్నికలు మే 18నుంచి 28వరకూ జరుగుతవని బ్రిటిష్ కామన్‌వెల్త్ వ్యవహారాలూ, వలసలశాఖ మంత్రి శ్రీ డంకన్ శాండీస్ పార్లమెంట్‌లో ప్రకటించారు. కెన్యా ఉత్తర సరిహద్దు జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో 7వ ప్రాంతమును ఏర్పాటుచెయ్యాలని నిర్ణయించినది, బ్రిటిష్ ప్రభుత్వము ప్రాంతీయ శాసన సభలకూ, జాతీయ పార్లమెంటుకూ దిగువసభకూ విడివిడిగా ఎన్నికలు జరుగుతవి

బ్రిటిష్ వన్యమృగ ప్రదర్శన

లండన్, మార్చి 18

బ్రిటన్‌లోని వన్య మృగములను పరిచయంచేసే ప్రదర్శన లండన్‌లో మే 17 నుండి 26వరకూ జరుగుతుంది. బ్రిటన్‌లో ఇట్టిప్రదర్శనలలో ఇదే మొదటిది.

ఆధునిక పరిశ్రమల ఏర్పాటు కారణంగా వన్యమృగములు అంతరించిపోకుండా చేయవున్న కట్టుబాట్లనుకూడా మావిస్తారు ఈ ప్రదర్శనలో.

మొక్కలూ, జంతువుల పరిరక్షణకు ప్రకృతి మండలి-తదనుబంధ సంఘాలు చేస్తున్న ఏర్పాటును కూడా ప్రదర్శన ద్వారా తెలుసుకోగలరు

ఉరప్పనూర్ గ్రామంలో ప్రశాంత పరిస్థితి

మధురై, మార్చి 18 (పి.టి.ఐ.)

నిన్న ఉదయం పోలీస్ కాల్పులు జరిగిన ఉరప్పనూర్ గ్రామంలో పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నది. తిరుమంగళం సమీపంలోని ఈ గ్రామంలో పోలీస్ కాల్పులవల్ల ముగ్గురు మరణించిన విషయం పాఠకులకు విదితమే.

ఆ గ్రామంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు పోలీస్ దళాన్ని ఇంకా అక్కడి నుండి ఉపసంహరించలేదు

పోలీసు కాల్పులలో గాయపడిన తొమ్మిది మంది పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్టు తెలుస్తున్నది. వీరిని ఎల్ కిస్ ఆస్పత్రిలో చేర్చారు.

గత అర్ధరాత్రి దాటిన అనంతరం ఆసుపత్రి వద్ద విచారించగా ముఖ్యంగా ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్టు తెలిసింది.

కాన్పూర్‌లో శ్రీ మీనన్ కారుపై రాళ్ళ వర్షం

జనసంఘం. ఆర్. యస్. యస్. వాలంటీర్ల అత్యాచారం

కాన్పూర్, మార్చి 18 (పి. టి. ఐ)

విద్యార్థుల సమావేశంలో ప్రసంగించే నిమిత్తం మాజీ రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ గత రాత్రి ఇక్కడి బ్రతి ధర్మశాలకు వచ్చిన సందర్భంలో కొంత మంది ప్రదర్శకులు నిరాదాలుచేస్తూ ఆయనకారుపై రాళ్ళు రువ్వారు.

శ్రీ మీనన్‌కు ఏమీ చెప్పలు తగులలేదు జిల్లా అదనపు న్యాయమూర్తి (నగరం) శ్రీ గ్రీస్ చంద్రకు ఒకరాయి వచ్చి తగిలింది

పోలీసులు హెచ్చరించిన మీదట ప్రదర్శకులు అక్కడి నుండి వెళ్ళిపోయారు.

ఢిల్లీనుండి కాన్పూర్ స్టేషన్‌కు చేరగానే జనసంఘం, ఆర్. యస్. యస్. వాలంటీర్లు సుమారు 200 మంది మీనన్‌ను చుట్టు ముట్టారు

శ్రీ మీనన్‌ను సురక్షితంగా కారు వద్దకు తీశారు. కాని శ్రీ మీనన్ అనుయాయులకుమాత్రం కొద్దిగా దెబ్బలు తగిలాయి మీనన్ తిరిగి వెళ్ళిపోవాలని ప్రదర్శకులు నినాదాలు చేశారు.

అంతర్జాతీయ శాంతి సాధనకు ఇండియా కృషి

పెకింగ్ యాత్రానాయకుడు శ్రీ దేవ్ ప్రసంగం

అగ్రా, మార్చి 17 (పి. టి. ఐ.)

అంతర్జాతీయ శాంతిసాధనకు ఇండియా సాగిస్తున్న కృషికి అంతా సహకరించాలని పెకింగ్ శాంతి యాత్రికుల బృందానికి నాయకత్వం వహిస్తున్న శ్రీ శంకరీ దేవ్ ఢాలీ ఇక్కడ కోరారు.

నేటి ప్రపంచానికి అవసరమైనది ప్రేమ, స్నేహం ఆత్మశక్తి-ఇవిమూడే నని ఆయన ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు

అమెరికా, రష్యాలంటి దేశాలు కూడా నేడు యుద్ధాన్ని వాంఛించడం లేదని చెబుతూ యుద్ధాన్ని శాశ్వతంగా నిర్మూలించడానికి శీఘ్ర కృషిచేయవలసి ఆయన కోరారు అమెరికాకు చెందిన శ్రీ లాబర్ కూడా ప్రసంగించారు.

దక్షిణ రొడీషియాలో ప్రేలుడు ప్రమాదాలు

బులవాయో (దక్షిణ రొడీషియా) మార్చి 18 (రాయిటర్)

ఆఫ్రికనులు నివసించే బులవాయో పట్టణాలలో గతశనివారంతెల్లవారుజామునుండు పదార్థాలను ప్రేల్చిన ఫలితంగా వందలాది ఆఫ్రికనులు కేకలు వేస్తూ పరుగెత్తారు.

మొదటి ప్రేలుడు రెండుమైళ్ళ వల్ల సంభవించినట్టు తెలిసింది.

సుమారు అరువందల మంది ఆఫ్రికనులు పాఠశాలలో ఉన్న సమయంలో మొన్నరాత్రి గిలిగ్నైట్ వినిపారు.

పాఠశాలలు మొదలైన తాటికోట్లు కాకుండా తిరోత్సవం జరపవలసివచ్చిందని విజ్ఞప్తి చేస్తూ ఆఫ్రికనులకు కరపత్రాలు పంచిపెట్టారు, స్వాతంత్ర్య పోరాటంలో కన్నుమూసిన వీరులకు శ్రద్ధాంజలి ఘటించవలసివచ్చిందని ఆఫ్రికనులకు విజ్ఞప్తి చేశారు.

ఫూల్ బాగ్ సభలో శ్రీ మీనన్ ప్రసంగం

కాన్పూరు, మార్చి 18 (పి.టి.ఐ.)

భారత దేశవిభాగాలను రూపొందించిన వారి పట్ల విశ్వాస ముంచి ప్రజలంతా జాగ్యంగా ఉన్నంత కాలం, భారతదేశం అయింప శక్యంగాని శక్తి వంతమైన దేశంగా మన గలదని మాజీ రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ నేడు ఇక్కడ అన్నారు.

ఫూల్ బాగ్‌లో నేటి సాయంత్రం జరిగిన ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఆయన భారతదేశ విదేశాంగ విధానాన్ని విమర్శించే వారిని తీవ్రంగా ఎదుర్కొంటున్న, మన దేశ రక్షణభాధ్యతను యితర రాజ్యాలకు అప్పగించ మని ఆ విధంగా చేయడంవల్ల మనం పొందిన స్వాతంత్ర్యానికి నిలువేమి ఉంటుందని, అన్నారు.

భారతదేశంనలో స్వతంత్ర దేశాలైన చైనా, పాకిస్తాన్లు మన సార్వభౌమత్వాన్నే సవాలు చేసాయని మన గౌరవ ప్రతిష్టలకు భంగంకల్గని విధంగా ఉండే పక్షంలో మాత్రమే శాంతితో పరిష్కారం చేసుకునే అవకాశం కలదని అన్నారు,

మనకు చెందిన భూభాగంలో అంగుళం చేలను సైతం అప్పగించబెట్టే ప్రాతిపదికపై వారితో సంభాషణలను జరుపే ప్రసక్తి లేదే లేదని అయన స్పష్టం చేశారు.

జార్స్ మైదానంలో తటస్థ ప్రభుత్వాధికారి హత్య

వియంటైన్, మార్చి 17 (ఎ.పి.)

ప్రిన్స్ సౌవన్నఫామా తటస్థ ప్రభుత్వాధికారి ఒకరు జార్స్ మైదానంలో గత శుక్రవారంనాడు హత్యగావింపబడినట్టు ఇక్కడ ప్రకటించారు.

హత్యకావింపబడిన అధికారి జార్స్ మైదానంలో విద్యార్థులు అసిస్టెంట్ డైరెక్టరు. ఈ అధికారి తటస్థ వాదుల నుండి చీలిపోయిన కమ్యూనిస్టు సామ్రాజ్యవాదులు కర్నల్ ద్యూవేను అనుయాయుడనియం పైను వర్గాలలోగట్టా.

పంతుళ్లులేని పాఠశాలలు

డూయిస్‌బర్గ్, మార్చి 18

పంతులు లేకుండా పాఠాలు చెప్పి తరగతి నిర్వహించడానికి పశ్చిమజర్మనీలో ప్రయత్నాలు సాగుతున్నాయి ఇది సాధించడానికి టెలివిజన్ సెట్లు వినియోగిస్తున్నారు. ఒక ప్రధాన తరగతి ఉంటే అనేక తరగతులలోని పిల్లలు తమ ముందున్న టెలివిజన్ సెట్ల ద్వారా పాఠాలు నేర్చుకుంటారు. ఈ తరగతులలో పిల్లలు ఏలా నింటువ్వారో ప్రధాన గదిలో చూడ్డానికి వీలుగా టెలివిజన్ కెమేరా మైక్రోఫోనులు ఈ గదులలో బిగించబడి ఉన్నాయి. ఆ కేమేరా మైక్రోఫోనుల ద్వారా మార్గాన్ని ఉన్న పంతులు అనేక గదుల్లోని విద్యార్థులతో సంభాషించడమును ప్రశ్నలకు సమాధానాలు చెప్పవచ్చును.

ఆర్నోల్ రచించిన పంతొమ్మిదివందల ఎనభై నాలుగు అను విజ్ఞాన సంబంధమైన కథలో ఇటి వివరణ ఒకటి ఉంది దానిని ఆధారంగా నే ప్రయోగంచేయడం మొదలుపెట్టి ఫలితాలు సాధించారు. ప్రయోగం హంబోర్న్ అను పారిశ్రామిక పట్టణంలో చేసేరు తిరిగిద్వారా టెలివిజన్ ప్రసారం గత పదిహేను ఏళ్ళుగా అమెరికాలో ప్రచారంలోఉంది దీనిని పశ్చిమ జర్మనీలో ప్రవేశపెట్టినవారు ప్రముఖ విద్యావేత్త మూలార్ట్ ఫ్రాన్స్ లోమాలె. విద్యాబోధనలో రేడియో టెలివిజన్, టేపురికార్డరు, ఫిల్ములు వంటి దృశ్య శ్రావ్యపద్ధతుల విశిష్టతను గూర్చిశోమాలె కృషి చేసారు. ఇక ముందు వీటి ప్రాముఖ్యాన్ని గూర్చి ఆయనకు నిశ్చితఅభిప్రాయాలున్నాయి వంతొమ్మిదివందలడెబ్బైనాటికి పశ్చిమ జర్మనీలో ఎనభైమూడు వేలమంది ఉపాధ్యాయులు కొరతపర్వడకలదని అంచనా, అందరికి టెలివిజన్ పాఠాలకు మంచి శిక్షణ ఉందని గ్రహించారు.

మూడు మాసాలముందు హంబోర్న్‌లో ఈ ప్రయోగాలు సాగుతున్నాయి. దినికు ఖర్చు సలభై వేల డన్ మార్కులు. అయితే కొంది తరగతుల విద్యార్థులకు టెలివిజన్ పాఠాలు అంగీగా వినికిరావు బదవ తరగతికి పైతరగతి చదువుచున్న అంటే పదిహేడు ఏళ్ళ పైబడినవారికి మాత్రమే ఇవి-మిక్కిలి ఉపయోగంగా ఉంటాయి. దీనికి కారణం చిన్న పిల్లలు పంతులు ప్రత్యక్షంగా ఎదురుగా ఉన్నప్పుడే బాగు వేర్పుతో గలుగుతారు. అదీగాక టెలివిజన్ ద్వారా వృక్ష శాస్త్రం భూగోళ శాస్త్రం. చరిత్ర జీవిత గణితం. కళల చరిత్ర, సంగీతం వంటి విషయాలు మాత్రమే పాఠాలు చెప్పడం సాధ్యం. మలార్ట్ తోమాలె విద్యా బోధనలో శిక్షణ పొందుటయేగాక ఫిల్ము డైరెక్టరుగాకూడా పట్టం పొందాడు ఆసియా, ఆఫ్రికా దేశాల్లోని ఉపాధ్యాయులు ఈ క్రొత్త పద్ధతి అంటేమక్కువ చూపిస్తున్నారు.

రు. 4 వేల విలువగల 'దాల్చినిచెక్క' స్వాధీనం

కాకినాడ, మార్చి 18 (స్వ.వి.)

ఈనెల 14 తేదీ గురువారం సాయంత్రం, యీ నగరంలోని కేంద్ర ఎక్సయిజశాఖ వేర విరోధక విభాగ ఉద్యోగులు శ్రీ ఎం. వెంకటేశ్వరరావు శ్రీ పి. హెచ్. సత్యనారాయణ, కాకినాడ రైల్వే స్టేషనువద్ద "కామ పింగు" అనే పారివద్దగల 60 కేజీల గోనెసంచిలో దాల్చినచెక్క రెండుపెట్టెలతో (విలువ సుమారు రు. 4000లు) పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు దాసినచెక్క దిగుమతి భారతప్రభుత్వం నిషేధించింది గనుక అందుకు భంగకరంగా దిగుమతి అయిన యీ పరుకును స్వాధీన పరుచుకున్నారు.

తిరుపతి వేంకట కవుల రచనల పరిశీలన

శ్రీ శిష్టా లక్ష్మీకాంతశాస్త్రికి సాహిత్య అకాడమీ బహుమతి

హైదరాబాదు, మార్చి 17. ఎ యస్.ఎస్

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ శ్రీ శిష్టా లక్ష్మీకాంతశాస్త్రి రచించిన "తిరుపతి వేంకటకవుల కృతుల పరిశీలాత్మక విమర్శన" అన్న గ్రంథం 1961-63 ఉత్తమ రచనగా నిర్ణయించి, ఆయనకు రు 2వేల రూపాయల రొక్కపు బహుమతినియివ్వడానికి నిశ్చయించింది.

దురాచారాల నిర్మూలనకు ప్రస్తుత పరిస్థితి తోడ్పాటు

స్నాతకోత్సవ సభలో ఉపరాష్ట్రపతి ప్రసంగం

హైదరాబాద్, మార్చి 18 (పి.టి.ఐ.)

దేశానికి కొత్తప్రమాదం ఎదురైనందువల్ల పాత దురాచారాలను ఒక్కసారిగా అంతమొందించడానికి అవకాశం కల్గిందని భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ ఇక్కడ అన్నారు.

పౌరిక స్వచ్ఛత, సాంఘిక అన్యాయాలు, మేధావిక మైనకుల్లు అజ్ఞానం దారిద్ర్యం-మొదలైన జాడ్యాలను మొదలంట నిర్మూలించడానికి అవకాశ మేర్పడిందని ఆయన అన్నారు.

కొత్తసవాలును స్థైర్యంతో స్వీకరించాలని ఆయన విద్యార్థులను ఉద్బోధించారు.

కళాశాలల సమితి స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

గుంటూరుజిల్లా గ్రంథాలయ సంఘం

గుంటూరు మార్చి 18 (స్వ వి)

గుంటూరు జిల్లాలో గ్రంథాలయ సంఘ సర్వసభ్య సమావేశం కాపూజీ కమిటీ హైస్కూలులో అడుసుమల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి శ్రీ బిళ్ళపురమల్లు లక్ష్మయ్య గుప్త స్వాగత వచనాలు పలికారు.

వ్యవస్థాపక కార్యదర్శి ప్రసాద్‌కు ప్రప్రథమంగా అశ్రుతాంజలిని ఘటించడం జరిగింది.

శ్రీయుతులు తుంబాల శ్రీరాములు (తమన సంఘాయితీసమితి అధ్యక్షులు) కాండూరి సీతారామయ్య (రేపల్లె), రాచపూడి లక్ష్మీనరసింహారావుగారలను కోల్పోవడం జరిగింది. శ్రీయుతులు అడుసుమల్లి శ్రీనివాసరావు, శ్రీ పుతుంబాక్ శ్రీ రాములు గుంటూరుజిల్లా లోకల్ బైబ్రరీ అధికారి టికి ప్రతినిధులుగా ఎన్నుకొనబడినారు.

గుంటూరుజిల్లా గ్రంథాలయ సంఘ జిల్లామహాసభను వేటపాలెంలో జరపడానికి స్వర్ణోత్సవాన్ని పెదపాలెంలో జరపటానికి సభవారు తీర్మానితంచడం జరిగింది.

జోనల్ స్థాయి నాటక పోటీలలో ఖమ్మంజిల్లాకు ప్రథమ బహుమతి

(ఆంధ్రభూమి విలేఖరి)

ఖమ్మం, మార్చి 18

జోనల్ స్థాయి సంగీత నాటక పోటీలలో వరుసగా మూడు సంవత్సరాలు ప్రథమ బహుమతిని పొందిన ఘనత ఖమ్మంజిల్లాకు దక్కింది.

వరంగల్లు కరీంనగరం ఆదిలాబాద్ నిజామాబాద్, ఖమ్మం, ఐదుజిల్లాలలో జోనల్ స్థాయి సంగీత నాటకపోటీలలో ఎల్లెందు జిల్లా పరిషత్తు హైస్కూలు బృందపు "అంతిమ విజయం" అనే నాటకాన్ని ప్రదర్శించి ప్రథమ బహుమతిని పొందింది ఈ నాటక ప్రదర్శనాలు ఈనెల 11వ తేదీన జరిగాయి.

గత సంవత్సరం రామవరం జిల్లా పరిషత్తు హైస్కూలు, అంతకు ముందు సంవత్సరం ఖమ్మం మల్టిమర్పస్ హైస్కూలు పోటీలలో ప్రథమ బహుమతులను పొందినవి.

గుంటూరు ఆయుర్వేద కళాశాల విద్యార్థి సంఘ వీడ్కోలు సభ

గుంటూరు, మార్చి 18

శ్రీ రామమోహన ఆయుర్వేద కళాశాల వీడ్కోలు సమావేశ గుంటూరు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ రామ వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగినది.

విద్యార్థి సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ జి అంజనేయాచార్యులు అధ్యక్షులకు, వక్తలకు స్వాగతము చెప్పి సభావేదికపైకి ఆహ్వానించిరి.

శ్రీ దేశిరాజు హనుమంతరావు, ఎ యస్. చలపతిరావు శ్రీ పి. వి. యస్ ధర్. యస్. సుబ్రహ్మణ్యశాస్త్రి జి. వెంకటేశ్వర శాస్త్రి, విద్యార్థి సంఘాధ్యక్షులు శ్రీ పి. రామకృష్ణ ప్రసంగించారు.

వెళ్లిన సంవత్సరపు విద్యార్థులకే కళాశాలకు బహుమతులు బడిన ప్రిన్సిపాల్ డా॥ డి. రంగాచార్యులకు శైలవర్ణ చిత్రమును శ్రీ రామవెంగళ రెడ్డి ఆవిష్కరించారు. వెళ్లిన సంవత్సరపు విద్యార్థులు ప్రిన్సిపాల్ను, కళాశాల అధ్యాపకులైన డా॥ ఎ. సుబ్బారావు. డా॥ జి. వెంకటేశ్వర శాస్త్రి డా॥ టి. పద్మావతమ్మ డా॥ ఎమ్. సత్యనారాయణ. డా॥ జి. వి. యస్ మూర్తి, డా॥ డి. శ్రీనివాసాయణ శ్రీ పి హెచ్ సత్యనారాయణ, శ్రీ డి. విద్యాధర్మ.

శైలవర్ణ చిత్రపట లేఖకుడు విజయనగర వాస్తవ్యులు శ్రీ సమిళ్ళాయ శర్మను. పుష్పమాలలాంకృతులను జేసి, చిత్రకారునకు మాతన సన్మానములతోను రు 116 తోను సత్కరించారు.

విద్యార్థి సభ కార్యదర్శి శ్రీ డి వి. ఆచార్య వార్షిక నివేదికను సమర్పించారు.

వినోదాలు ఆర్కెస్ట్రాబాలు వాయిద్య బృందములతో ఉచిత ప్రదర్శనను ఇచ్చి పలికులను ఆనంద పరచారు. తదనంతరము కళాశాల విద్యార్థులచే శ్రీ టి హనుమంతరావు. డి. రంగప్రసాద్ కవ్యాకుల్కము (నాటకము) నుండి రెండు దృశ్యములను ప్రదర్శించారు.

విద్యార్థి సంఘ ఉపాధ్యక్షులు శ్రీ సి. హెచ్. ఫణిభూషణ్ వందన సమర్పణతో సభ దిగ్విజయంగా ముగిసినది

సభా కార్య క్రమమునకు ముందు విద్యార్థి సమం తేనీటివిందు జేసినది.

పత్తికొండలో బి.సి.జి. టీకాలు వేసేకార్యక్రమం

పత్తికొండ, మార్చి 18

పత్తికొండ తాలూకా గ్రామాలన్నిటిలో మార్చి 18 తేదీనుండి 8 మాసాలపాటు రెండవ వర్యాయము క్షయ విరోధక టీకాలు వేసే కార్యక్రమం ప్రారంభ మవుతుంది. బి.సి.జి. పూర్వమ నిర్వహణలో ఒక బాక్ మెడికల్ టీము బాయకుడు, ఆరు గురు బి.పి.జి. టెక్నీషియన్లు పని చేస్తారు, పత్తికొండ పట్టణంలో నిన్న బి.సి.జి. మధ్యమ కార్యాలయంను పెట్టారు.

శ్రీ జి వరసింహారావును బి.సి.జి. టెక్నీషియనులు (ఆంధ్రభూమి) ప్రతినిధి కబ్బుల్లోని కార్యక్రమ వివరాలను గురించి అడుగగా ఈ విధంగా తెలిపారు: మొట్టమొదట గ్రామాలలో క్షయారము క్షయ విరోధక టీకాల అవశ్యకతను ప్రచారం చేస్తారు తర్వాత పసిపిల్లలు మొదలు కొని 15 సంవత్సరాల వయస్సు పిలలకు చెమ్లు యింజెక్షన్లు ఇస్తారు. 72 గంటల తర్వాత 96 గంటలలోపని పెగిటివ్ రియాక్టర్సుగ నిర్ధారణ అయిన వారికి బి.సి.జి (క్షయ విరోధక) టీకాలు వేస్తారు.

ఈనెల 24 వ తేదీన వరంగల్లులో లయన్స్ క్లబ్‌కు ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేఖరి)

వరంగల్లు మార్చి 18

ఉమాపాంతంలోగా వరంగల్లులో లయన్స్‌క్లబ్ ఏర్పాటుకు ఇక్కడ మరుకగా పత్రాలు జరుగుతున్నాయి క్లబ్ శాఖ ఏర్పాటుకు 25 మంది వ్యవస్థాపక సభ్యులు అవసరం.

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆసియా మండలం కార్యదర్శి శ్రీయస్.యస్. పెండ్యాల్ ఈనెల 24వ తేదీన ఇక్కడ క్లబ్ శాఖకు ప్రారంభోత్సవం జరుపుతారని లయన్ సదేంద్ర స్వరూప్ తెలుపుతున్నారు. ప్రారంభోత్సవ సమయంలోనే డైరెక్టర్లను కూడా ఎన్నికొంటారు. వెంటనే డైరెక్టర్ల బోర్డు ప్రథమ సమావేశం జరుగుతుంది లయన్ సదేంద్ర స్వరూప్ డాక్టర్ చంద్రమౌళీశ్వరరావు డాక్టర్ రాజారావు వీరలకు ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించే కార్యక్రమాలు నిర్వహించ గలమని తెలిపారు

రాజమండ్రిలో హర్తాళ్ స్వర్ణకారులపట్ల సానుభూతి

రాజమండ్రి, మార్చి 18 (స్వ వి)

రాజమండ్రి పట్టణ వాణిజ్య మండలి వారి ఆదేశానుసారంగా- ఈ నెల 16వ తేదీన పట్టణంలోని బట్టలు-కిరాణా-కాయిదా మాసా- సుగంధద్రవ్యాలు-విలాసవస్తువుల దుకాణాలన్నీ, నిరుద్యోగులై అవస్థపడుతున్న స్వర్ణకారుల దుస్థితిపట్ల సానుభూతి ప్రదర్శనగా, మూసివేసి హర్తాళ్ జరిపారు. వాణిజ్య మండలివారి కరపత్రంలో స్వర్ణకారులకు సానుభూతితో బాటు- అమ్మకం పన్ను విధిస్తూవున్న అంచనా విధానమూ- కేంద్రప్రభుత్వం కొత్తగావిధించిన పన్నులపట్ల నిరసన- ఆహార భద్రత నిరోధ చట్టంక్రింద పేరారోపణ పద్ధతి తీరవలసి, కూడా వెల్లడించారు:

వరంగల్లులో హోమ్‌గార్డ్ దళం ఏర్పాటుకు సన్నాహాలు

(ఆంధ్రభూమి విలేఖరి)

వరంగల్లు మార్చి 18

110 మంది సభ్యులతో కూడిన హోమ్‌గార్డుదళాన్ని ఈ సాంతంలో ఏర్పాటు కానున్నట్టు వరంగల్లు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ మనోజ్ కుమార్ "ఆంధ్రభూమి" విలేఖరికి తెలిపారు.

హోమ్‌గార్డు దళంలో చేరడానికి పెక్కుమంది ఆసక్తి చూపుతున్నారు.

హోమ్‌గార్డు దళానికి హనుమకొండలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో మూడు వేలపాటు శిక్షణ ఇస్తారు.

రష్యాకు ఇరాక్ ఆక్షేపణ

కైరో, మార్చి 18 (ఎ ఎస్.పి.)

మాస్కోలోని ఇరాక్ దౌత్య కార్యాలయం వద్ద ఇటీవల ప్రదర్శనలు జరిపినందుకు రష్యాకు ఇరాక్ ప్రభుత్వం ఆక్షేపణ తెలిపినట్టు బాగ్దాద్

అసెంబ్లీలో పరిశ్రమలశాఖ పద్దుల ప్రతిపాదన

(8వ పేజీ తరువాయి

దరఖాస్తులను ప్రయోగాటి సంఘం జారీ పరిశీలన నుంచి మినహాయించాలని ప్రభుత్వం నిశ్చయించింది

విద్యుచ్ఛక్తి పరిస్థితి మెరుగైనప్పుడు అదేవిధమైన సౌకర్యాన్ని పారిశ్రామిక రేకాలలో కాకుండ ఇతరశాఖ చెల్లొల్పడే మధ్యతరహా చిన్న తరహా పరిశ్రమలకు కూడా విస్తరింపజేయాలని అనుకొంటున్నాం

విద్యుచ్ఛక్తి సరఫరా రేట్లలో కన్సెషన్లు యిచ్చే విషయమై పెద్దతరహా పాడకంబార్లకు కన్సెషన్లు యివ్వడానికి సంబంధించి ప్రస్తుతమున్న ఉత్తరువులను మధ్యతరహా చిన్న తరహా పరిశ్రమలకు కూడా వర్తింపజేయడం ఎంతవరకు సాధ్యమన్న విషయాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నది. వివిధ పరిశ్రమలకు కావలసిన నీరు సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నది మంజీరా నీటి సరఫరా పథకం, కిన్నెరసాని ప్రాజెక్టువంటి పెద్ద ప్రాజెక్టుల పని బాగా సాగుతున్నది అమ్మకం పన్ను భారాన్ని తగ్గించడం మొదలైన పన్నుల ద్వారా కొత్త పరిశ్రమలకు మరింత ప్రోత్సాహం కల్పించడం ఎంతవరకు సాధ్యమో కూడ ప్రభుత్వం పరిశీలిస్తుంది

పారిశ్రామిక అల్కహాలుపై గ్యాలను ఒక్కంటికి వసూలు చేస్తున్న ఒక రూపాయి గ్యాలన్ చేక్ యుమం మూలంగా అల్కహాలుపై ఆధారపడిన పరిశ్రమల అభివృద్ధి బాగా దెబ్బతింటున్నదని తెలియజేయ బడుతున్నది. కాబట్టి ఈ యమమును తగు విధంగా సవరించడం ఎంతవరకు సాధ్యమో పరిశీలించడం కోసం ప్రభుత్వం ఇటీవలే ఒక పథకాన్ని ఏర్పాటు చేసింది

పారిశ్రామికాభివృద్ధి సంస్థ

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ తన ఆశయాలను పురస్కరించుకొని, ఆవసరమైన పండ్రాలలో పాధ్యమైతే ప్రయివేటు రంగం వారి ఆర్థిక సహకారంతో స్వయంగా స్థాపించటంకోసం యోగ్యమైన కొన్ని పరిశ్రమలను ఎంచుకొని వాటిని పరిశీలించడం ప్రారంభించింది.

ఈ సంస్థ స్వయంగా స్థాపించటానికి యోగ్యమైనవిగా పది పరిశ్రమలను ఎంచుకొన్నది వాటిని గురించి పరిశీలించడం ప్రారంభించింది. ఆ పది పరిశ్రమలలో పిండి కోసం పారిశ్రామిక లైసెన్సులకు దరఖాస్తు పెట్టుకొన్నది ఈ పదు పరిశ్రమలలో భారతప్రభుత్వం నుండి ప్రొవిజనల్ లైసెన్సు ఇన్సులేటర్ల ప్రాజెక్టులు లైసెన్సు బాల్ బేరింగు ప్రాజెక్టులుకాలేటర్ ఆఫ్ ఇన్టెంట్ వచ్చాయి త్వరలో గ్లాసు దుక్కు ఇనుము ప్రాజెక్టులకు లైసెన్సులు లేదా ఇన్వెస్టుమెంటు సర్టిఫికేట్లు రాగలవు ఈ సంస్థ ప్రొవిజనల్ లైసెన్సులు ఇన్సులేటర్లు, బాల్ బేరింగ్స్ గ్లాసు ప్రాజెక్టుల విషయంలో సాంకేతిక సహకారంకోసం వరుసగా జెకోస్లొవేకియా జపాను హంగేరి దేశాల సంస్థలతో సంప్రదింపులు జరుపుతున్నది

దుక్కు ఇనుము ప్రాజెక్టుకు 100 శాతం పెట్టుబడి మిగతా పరిశ్రమలకు 25 శాతం పెట్టుబడి చొప్పున పేటెంట్లన్నిటికి రు 600 లక్షల మొత్తం కావలసి ఉంటుంది

స్వయంగా స్థాపించదలచిన పరిశ్రమలలో ఆంధ్రప్రదేశ్‌లో స్థాపించే దుక్కు ఇనుము ప్రాజెక్టుమగూరి ప్రత్యేకంగా పేర్కొనవలసివుంటుంది ఈ ప్రాజెక్టు వేటా ఒకలక్షటన్నుల దుక్కు ఇనుమును తయారుచేసే శక్తి కలిగి ఉంటుంది దీనికి మొత్తం రు. 7-8 కోట్లు వ్యయం కాగలదని అంచనా.

ప్రభుత్వవాణిజ్యసంస్థలు

తర్వాత ప్రభుత్వవాణిజ్య సంస్థలు పాటించిన ప్రగతినిగురించి మంత్రి సంగ్రహంగా వివరించారు

కాజమండ్రిలోని ఆంధ్ర పేపర్ మిల్లుకు 1961-62 లో వచ్చిన నష్టాన్ని తగ్గించడానికి 1962-63 లో చర్యలు తీసుకోబడినదని కృషి ఫలితంగా ఈ మిల్లు ఈ సంవత్సరంలో మంచి ఫలితాలను చూపగలదని ఆశించబడుతున్నది.

గూడూరులోని ప్రభుత్వ పింగాణీ ఫ్యాక్టరీ 1961-62 లో ఈ ఫ్యాక్టరీ 10.63 లక్షల కొనుగోలు బరువుగల వస్తువులను తయారు చేసింది వీటి విలువ రూ 5.79 లక్షలు. 1960-61 లో ఉత్పత్తి విలువ రూ 4.93 లక్షలు ఈ సంవత్సరం జరిగిన అమ్మకాల విలువ రూ 8.49 లక్షలు కన్నాంటే సంవత్సరం 1962-63 లో పింగాణీ ఇన్సులేటర్ల ఉత్పత్తి ఆపు చేయబడింది. వీటికంటె శానిటరీ సామానువల్ల ఎక్కువ లాభాలు వస్తూండడం మూలంగా యీ శానిటరీ సామాను ఉత్పత్తి పెంపుచేయబడింది

గూడూరులోని ప్రభుత్వ గ్లాసు ఫాంట్లు 1963-64 సంవత్సరాంతానికి కొత్త అర్థించగలదని ఆశించబడుతున్నది

(శ్రీ) వెంకటేశ్వర కాగితం సాంబోర్డు మిల్లు కోసుగోలు చేయడానికి కొందరు ప్రయివేటు సంస్థవారు ముందుకు వచ్చారు ప్రభుత్వం వీరిని పరిశీలిస్తున్నది

సింగరేణి కాలరీస్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఢిల్లీలో 1962 డిసెంబరులో జరిగిన ఒప్పందం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా ఈ స్వీటీ మూలధనం ఋణాల మూలధనం 1:2 దామాషాలో వుండాలని అంగీకరించబడింది. కాబట్టి ఈ కంపెనీ అధికారం పొందిన మూలధనాన్ని ప్రస్తుతం వున్న 4 కోట్ల నుంచి 6 కోట్లకు పెంచవలసివుంది ఇందులో మన ప్రభుత్వం వాటా రూ 5.4 కోట్లు భారత ప్రభుత్వం వాటా రూ. 3.6 కోట్లు ఈ రెండు మొత్తాలను మూడవ ప్రణాళిక కాలంలో పెట్టుబడి పెట్టవలసివుంది. సవరించిన వాటా మూలధనం లో 9 కోట్లలో ఈ ప్రభుత్వం యొక్క వాటాను సమకూర్చడంకోసం భారత ప్రభుత్వం రూ. 3 కోట్లకు ఋణంగా యివ్వడానికి సమ్మతించింది ఇందులో రూ 1 కోటి 1964-65 లోను మిగత మొత్తం 1965-1966 లోను భారత ప్రభుత్వం యిస్తుంది ఈ ప్రభుత్వానికి ప్రస్తుతమున్న రూ 5.4 లక్షల ఋణం కూడ "స్వీటీ" వాటా మూలధనంగా మార్చబడుతుంది

భారత ప్రభుత్వంవారు ప్రభుత్వ రంగంలోని వ్యాపార సంస్థలకు ఇచ్చే ఋణాల విషయంలో నిర్దేశించబడే నిబంధనలు, షరతులూ కొన్నిగనులకు భారత ప్రభుత్వం ఇచ్చే ఋణ సహాయ విషయంలో కూడ వర్తింప చేయాలని సమ్మతింపబడింది

నిజాంసంచార ఫ్యాక్టరీ క్రొత్తగా మూలధనాన్ని సేకరించకుండా తన సవరణ పథకాలకయ్యే పెట్టుబడి వ్యయాన్నంతా సుమారు ఒక కోటి రూపాయల వరకూ తన స్వంత వనరుల నుండియుఇతర పెట్టుబడిపథకముండియు భరించింది 1961-62 సంవత్సరంలో దేశమంతటా సంచార ధర బాగా తగ్గిపోయిన కారణంగా సంచార ఆదుర్మశంవల్ల లభించే మొత్తం తగ్గిపోయింది అయినా ఇప్పట్లో పెంగి ఉన్న అమ్మకం ధర ఎగుమతి అవకాశాలు ఎక్కువగా ఉన్న సంచార నిల్వలను వదిలించుకోవడంలోను వచ్చే సంవత్సరంలో కంపెనీ యొక్క ఆర్థిక ఫలితాలను అభివృద్ధిపరచడంలోను సహాయపడగలదని ఆశించబడుతున్నది

ఆజంజాహి మిల్లును రు 20 లక్షల అంచనా వ్యయంతో ఆధునికపరిచి కదుళ్ళ సంఖ్యను 6,000 వరకు పెంచడానికి సంబంధించిన విస్తరణ పథకం మొకటి ఆలోచనలో ఉన్నది.

ప్రాగాటూల్స్ కార్పొరేషన

ఈ కంపెనీలో భారత ప్రభుత్వం వారికి అత్యధిక భాగం వాటాలు ఉన్నాయి. ఈ కంపెనీ యొక్క చెల్లించిన మూలధనం రు 150.54 లక్షలు ఈ కంపెనీ రిజర్వునిధులు మిగులునిధులు మొత్తం రు. 2-46 లక్షలు కంపెనీ యొక్క వాటా మూలధనంలో 51 శాతం కాస్త్రీ ప్రభుత్వానిది 1961-62 సంవత్సరంలో ఈ కంపెనీకి రు. 4.84 లక్షల నష్టం వచ్చింది.

భారత ప్రభుత్వంకోసం ప్రత్యేకించిన రు. 18,64 995ల సబ్సిడీయిలు కాని మూలధనం సుండి వారు 88 98 "ఈ స్వీటీ" వాటాలను కొన్నారు అంతేకాక సంవత్సరానికి 6 శాతం వడ్డీతో రు 20 లక్షల దీర్ఘకాలిక ఋణాన్ని కూడ మంజూరు చేశారు. అమలు జరుగుతున్న కంపెనీ విస్తరణ కార్యక్రమానికి ఈ నిధులు వినియోగించ బడుతున్నాయి సి.ఎల్. డ్రిల్ చక్కులు టూల్స్ కట్టర్ గ్రైండర్లు (కొన్ను పిన్‌మాన్ రకం) ఉత్పత్తి 1963 సంవత్సరపు మొదట భాగంలో ప్రారంభమవుతుందని ఆశించబడుతున్నది కంపెనీ యొక్క బడ్జెట్ ఇప్పుడు మరింత సమర్థవంతంగా వ్యాపార పరిశీలనను వ్యవహరించేటట్లు చేయడంకోసం అధికారుల భారత ప్రభుత్వంవారు ఇటీవల పునర్వ్యవస్థీకరించారు

ప్రభుత్వ వాటాలు తక్కువగా మాత్రమే ఉండి ప్రభుత్వ ఋణ సహాయాన్ని బాగా పొందిన సిర్పూర్ కాగితం మిల్లు వరంగల్ లిమిటెడ్ కాజీపేట్ గ్లాస్ ఫ్యాక్టరీ గురించి కూడా మంత్రి ప్రస్తావించారు.

ఆలోచనలో భారీ పరిశ్రమలు

రష్యా ప్రభుత్వంవారి తోడ్పాటుతో సింథటిక్ (డ్రగ్స్) ఫ్యాక్టరీ పాదనకు సంబంధించిన పని చురుకుగా సాగుతున్నది అనుకొన్న ప్రకారం 1964 సంవత్సరం ఆఖరుకు సింథటిక్ (డ్రగ్స్) ఫ్యాక్టరీ ఉత్పత్తి మొదలు పెడుతుందని ఆశించబడుతున్నది భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం స్థాపనకు సంబంధించిన పనికూడ సాగుతున్నది. 1965-66లో ఇది ఉత్పత్తి మొదలు పెడుతుందని ఆశించబడుతున్నది.

ఉక్కు ప్లాంటు

వాలుగవ పంచవర్ష ప్రణాళిక కాలంలో 2 1/2 మిలియను టన్నుల ఉత్పత్తి శక్తిగల ఒక ఉక్కు ప్లాంటు కేంద్ర రంగంలో విశాఖపట్టణములో స్థాపించబడవచ్చునని ఉక్కు భారీ పరిశ్రమల మంత్రి ఇటీవల హైదరాబాదు వచ్చినప్పుడు సూచించారు. నీటి లభ్యత గురించి ప్రాజెక్టు అనుకూలత గురించి ప్రాథమిక పరిశీలనలు జరుగుతున్నాయి

కొత్తగూడెం విశాఖ ఎరువుల కర్మాగారాలు గురించి రాష్ట్రం లడుకున్నుల చొప్పున ఉత్పాదక శక్తిగల రెండు దుక్కు ఇనుము ఫ్యాక్టరీలకు లైసెన్సులు మంజూరైన విషయాన్ని గురించి ప్రస్తావించారు

అణువిద్యుత్కేంద్రం

కాష్ట్రంలోని స్థాపనకు ఉద్దేశించిన అణువిద్యుత్కేంద్రాన్ని భారత ప్రభుత్వంవారు మద్రాసురాష్ట్రంలో వెలకొల్పేటందుకు నిశ్చయించినట్లు తెలుస్తున్నది. అయినా మరొక అణువిద్యుత్శక్తి కేంద్రం స్థాపించేనిమిత్తం మనం సూచించిన ప్రదేశాన్ని అంటే శ్రీశైలం వద్దనున్న సోమశిల గురించి ఇంకా భారతప్రభుత్వం ఆలోచిస్తున్నట్లుగా మనకు తెలియచేయబడింది

లఘు పరిశ్రమలు

ఇదివరకే ప్రారంభించబడ్డ పథకాలను కొనసాగించడానికి, క్రొత్త పథకాలను అమలు పరచడానికి పద్దులలో తొలుత కేటాయించిన రు. 350 లక్షల మొత్తం రు 307 లక్షల మొత్తానికి తగ్గించబడింది బడెటులో 1962-63-కోసం రు 60 60 లక్షల మొత్తం 1963-64 కోసం రు 9 00 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో పరిశ్రమలకు రాష్ట్ర సహాయం చట్టం క్రింద అప్పులు ఇవ్వడానికి కేటాయించిన మొత్తం చేరివుంది

పనాజీనగరులో ఒక కంపోజిటు టూల్సురూం పరిశ్రమను వర్క్‌షాపు స్థాపించడానికి ఇటీవలనే మంజూరీ ఈయబడింది ఇది కొత్త పరికరాలు డైలు జిగులు ఫిక్చర్సు మొదలైన వాటిని తయారు చేస్తుంది ఆ పరికరాలు రక్షణ. సినిలు కార్యములకు కావలసిన వివిధ ఇంజనీరింగు వస్తువులను తయారు చేయడానికి చాల ముఖ్యమైనవి.

మరో 4 సహాయం పొందే ప్రయివేటు పారిశ్రామిక ఎస్టేట్లు. హైదరాబాదు పెద్దరాబాదు రెండు సాధారణ ఎస్టేట్లు రెండు గ్రామీణ పారిశ్రామిక ఎస్టేట్ల పని 1963-64లో ప్రారంభించ బడుతుంది

1963-64వ సంవత్సరపు బడెటు అంచనాలలో రు 4.6 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో తెలంగాణా మిగులు నిధుల్లోనుండి లక్ష మయ్యేరు 22.5 లక్షల మొత్తం చేరి ఉంది

చిన్నతరహా పరిశ్రమల కార్పొరేషను

కార్పొరేషను తన మేనేజిమెంటు క్రింద ఉంచబడిన చిన్నతరహా ఉత్పత్తి కేంద్రాలను వ్యాపార పరంగా నడపడానికి కట్టుదిట్టమైనచర్యలుతీసుకొంటున్నది

చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికోసం చేసిన చెప్పుకోదగ్గ పని ఏమ టే గ్రామ పారిశ్రామికీకరణ ప్రాజెక్టులు ఏర్పాటు చేయడం

ఈ పథకం క్రింద గుంటూరు అనంతపూరు, నల్గొండ జిల్లాలో 3 డెవలపుమెంటు ప్రాజెక్టులు మంజూరు చేయబడాయి ఈ ప్రాజెక్టులో 3 లక్షలు మొదలుకొని 5 లక్షలవరకు జనసంఖ్య కి మొదలుకొని 7 వరకు ప్లాంటులు ఉన్నాయి భారత ప్రభుత్వం వారు రాష్ట్ర ప్రణాళికలో కేటాయించిన మొత్తానికి తదనుగుణంగా ప్రతిప్రాజెక్టుకు రు 20 లక్షల మొత్తం గ్రాంటుకూడా యిచ్చారు

ఈ ప్రాజెక్టుల ప్రత్యేకత ఏమంటే నిర్మాణాత్మక కార్యక్రమాల్లో అభివృద్ధిగల తగిన అనధికార వ్యక్తుల ద్వారా గ్రామీణ, చిన్నతరహా పరిశ్రమల సమన్వితాభివృద్ధిని సాధించడం

ప్రభుత్వంవారు రాష్ట్రస్థాయి ఉన్నతాధికార బలహీన సంఘాన్ని, మూడు ప్రాజెక్టు ప్రాంతాల్లో మూడుప్రాజెక్టు నిర్వహణ సంఘాలనుకూడ నియమించారు

ఖాదీ, గ్రామీణ పరిశ్రమలు

ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డు రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉద్యోగవకాశాలను కల్పించేనిమిత్తం కుటీర, గ్రామీణ పరిశ్రమలను స్థాపించుటకు ప్రోత్సహించుటయే రాష్ట్ర ప్రభుత్వంవారి విధానమై ఉన్నది

ఖాదీ కమీషను ఆమోదించిన రీతిగా 1963-64 సంవత్సరానికి బోర్డు పథకాలకు సంబంధించిన బడెటు రు.2,26,44 420ల మొత్తంతో కూడి ఉంది.

బోర్డు ఇంతవరకు వివిధ పరిశ్రమలకు సంబంధించిన సుమారు 800 సంస్థలకు రు 97 87,275ల మొత్తం అప్పుగా 47,08,840 ల మొత్తం గ్రాంటు ఇచ్చింది

కాటిబెల్లం పరిశ్రమ క్రింద ప్రభుత్వంవారు మంజూరుచేసిన రెండు ఒక టన్ను కాటి చక్కెర ప్లాంట్లను రేపల్లి నూజివీడులో స్థాపించే పని సాగుతుంది

బోర్డు మంజూరు చేసిన వివిధ పథకాలను అమలు పరచడానికి జిల్లాల్లో పరిపాలక లేక సాంకేతిక సిబ్బంది ఏదీలేదు కాబట్టి అధికారిక సహకార సంఘాలకు చేసే ఆర్థిక సహాయాన్ని పంచాయతీ సమితుల ద్వారా అందజేయాలని ప్రతిపాదించింది. ఆ ప్రతిపాదనను ప్రభుత్వంవారు పరిశీలిస్తున్నారు.

తోళ్ల పరిశ్రమ

రాష్ట్ర మంతటా ఈ పరిశ్రమాభివృద్ధికై విధానాలను రూపొందించడానికి విస్తృతమైన అధికారులతో విశాల ప్రాతినిధ్యం మీద ఒక సలహా సంఘం అప్పుడేఏర్పాటు చేయబడింది. ఏర్పాటు అయిన నాలుగునెలలలోగానే ఈ సలహా సంఘం ఒక పథకం నిర్మాణ కార్యక్రమాన్ని తయారుచేసింది. ఈ పథకం క్రింద హైదరాబాదు విజయవాడ. ఏలూరులో ఉన్న పాదరక్షల కేంద్రాలను పునర్నిర్మాణం గావించడంతో

(మిగతా 6వ పేజీలో)

జాతీయ రక్షణ నిధికిగాను యంగ్ మెన్స్ రెడ్డి అసోసియేషన్ తరపున కార్యదర్శి శ్రీ బి. విఠల్ రెడ్డి ఈ నెల 18న ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి రు. 2 వేల చెక్కు బహూకరిస్తున్నప్పటి దృశ్యం

వీలైనంత త్వరలో ప్రైస్‌కౌన్సిల్ ఏర్పాటు

రాజ్యసభలో సమాచార శాఖ మంత్రి శ్రీ గోపాలరెడ్డి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 18 (పి. టి. ఐ)

ప్రైస్ కౌన్సిల్ ఏర్పాటు అయిన తర్వాత, వార్తా పత్రికలగుత్తాధిపత్యం విషయాలను ప్రభుత్వం దాని దృష్టికి తీసుకు రానున్నదని సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖా మంత్రి శ్రీ వి. గోపాలరెడ్డి రాజ్య సభలో శ్రీ బూపేష్‌గుప్తాకు చెప్పారు

వీలైనంత త్వరలో ప్రైస్ కౌన్సిల్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.

గత నెల ప్రెస్ ఇన్స్టిట్యూట్ సదస్సులో పారిశ్రామిక వేత్తలకే పత్రికలయ జమాన్యానికి సంబంధించి ప్రధాన మంత్రి చేసిన మాటనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదా అని శ్రీ గుప్తా అడిగారు.

వార్తా పత్రికలలోని గుత్తాధిపత్యం సమస్యను ప్రభుత్వంపరిశీలిస్తున్నదని శ్రీ రెడ్డి అన్నారు ఇటీ కేసులను ప్రెస్ కౌన్సిల్ దృష్టికి తీసుకు రావలసినదిగా ప్రెస్ కమీషన్ సూచించింది

రాజ్యసభలో భూపేష్‌గుప్త వాకౌట్

న్యూఢిల్లీ, మార్చి 18 (పి. టి ఐ.)

"ప్రజాధనం అపహరణకు" సంబంధించి కాసడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పడానికి ప్రభుత్వం నిరాకరించడం వల్ల నిరసనగా రాజ్యసభలోని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్తా నేడు ప్రశ్నోత్తరాల సమయంలో సభనుండి నిష్క్రమణ జరిపారు.

ప్రశ్నోత్తరాల సమయం గడిచిన మీదట ఆయన తిరిగి సభలోకివచ్చారు.

జీవిత భీమా కార్పొరేషన్ చాలు చేసిన కేసులో కాన్పూరులోని ఒకనొక పారిశ్రామిక వేత్తకు వ్యతిరేకంగా న్యాయస్థానం 18 లక్షల రూపాయలకు డిక్రీ ఇవ్వగా ఆస్తిని జప్తుచేయడానికి చర్యలు గైకొనడంలో ప్రభుత్వం విఫలమైనదా అని శ్రీ గుప్తా ఆర్థిక ఉపమంత్రి శ్రీ వి. ఆర్. తగత్‌ను కోరారు.

ఆయా న్యాయస్థానాల్లోని ఆయా కేసుల వివరాలు తనకు అందలేదని మంత్రి అన్నారు.

తన ప్రశ్నకు సమాధానంగా ప్రభుత్వం సమాచారం తెలుపనందువల్ల అసంతృప్తి వల్లనే తన హక్కుకు భంగం కలిగిందని శ్రీ ఎ. ఎమ్. కారిఖ్ నిరసన తెలిపారు.

ప్రత్యేకించిన తేదీలోగా ప్రభుత్వానికి సమాచారం లభ్యం కానప్పుడు సభ్యునికి ఆ విషయం తెలియజేయాలని సభాధ్యక్షుడైన డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఆ ఉపమంత్రికి సూచించారు.

శ్రీ భూపేష్‌గుప్తా అంతకు కాన్పూర్‌కు సంబంధించిన ఆ కేసు గురించి ప్రశ్నించారు. నిర్బంధంలో ఉంచవలసిందన్న ఉత్తర్వుతోకూడినఅధికారులు జరపవలసిన చర్యలు గైకొనకపోవడమే కాక, డిక్రీ ఉపసంహరణకై ప్రభుత్వం న్యాయ సాయాన్ని కోరిందా అని శ్రీ గుప్త ప్రశ్నించారు.

సింహళంలో ఉద్యోగాల కోటానిర్ణయానికి చట్టం

ఫలితాలు అక్కడి భారతీయులకు నష్టదాయకం కాగలని ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ మార్చి 18 పి.టి.ఐ

సింహళంలో సింహళీయులకు సింహళేతరులకు ఉద్యోగాల విషయంలో కోటా నిర్ణయిస్తూ చట్టం చేయడం వల్ల అక్కడ నివసిస్తున్న విదేశీపౌరసత్వమూ లేని భారత జాతీయులకు నష్టంలేదనే అవకాశముందని ప్రధాని నేడు రాజ్యసభలో వెల్లడం సింహళ భారతీయులెక్కువగా టీస్టేట్లలో పనిచేస్తున్నారు

ఇంతవరకు సింహళ ప్రభుత్వం ఇట్టి బిల్లును ప్రవేశ పెట్టలేదని, అయితే పత్రికల్లో మాత్రం ప్రభుత్వం ఇట్టి బిల్లును ప్రవేశపెడుతుందని వార్తలు వస్తున్నాయని ప్రధాని ప్రశ్నోత్తరాల సమయంలో ప్రకటించారు.

శ్రీ గోల్‌వాల్కర్ బర్మా పర్యటనకు పాస్‌పోర్టు నిరాకరణ

న్యూఢిల్లీ, మార్చి 18 (పి. టి. ఐ.)

రాష్ట్రీయ స్వయం సంఘం అధ్యక్షుడు శ్రీ ఎమ్. యస్. గోల్‌వాల్కర్ బర్మా పర్యటనకు పాస్‌పోర్టు నిరాకరించబడినది.

విదేశీయ వ్యవహారాల శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు రాజ్య సభ్యులు శ్రీ రాజపేయికి ఈ సమాచారం తెల్పారు ప్రెజీ శ్రీయస్ దృష్ట్యా, పాస్‌పోర్టు తిరస్కృతికి గల కారణాలు తెల్పడం సాధ్యం కాదని ఆయన అన్నారు.

రక్షణసిబ్బంది సహాయార్థం సంగీత కార్యక్రమం

ఈనెల 24వ తేదీన బొల్లారంలో ఏర్పాటు

హైదరాబాదు, మార్చి 18 (ఎ.యస్.యస్)

రక్షణ సిబ్బంది సహాయార్థం బొల్లారం పోలో గ్రౌండ్స్ వద్ద ఈనెల 24వ తేదీ సాయంత్రం గం. 6-30నిలకు ఒక సంగీత కార్యక్రమం జరుగుతుంది.

ఆ కార్యక్రమంలో శ్రీ యు తు లు మహేందర్ కపూర్ బల్ బీర్. కుమారి మీనాపురుషోత్తం కుమారి ఆశాలతా కులకర్ణి మొదలైన ప్రముఖ కళాకారులు పాల్గొంటారు.

హరిజనులకు సంజీవయ్య ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలు

అక్షరాలా అమలు పరుస్తున్నట్లు మంత్రి ప్రకటన; ఎక్సైజ్ సాంఘిక సంక్షేమ పద్దులకు అసెంబ్లీ ఆమోదం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్. మార్చి 18

ఉద్యోగాలలో హరిజనులకు షెడ్యూల్ తెగలకు లోగడ ప్రభుత్వంకలుగచేసిన వెయిటేజి మొదలైన సౌకర్యాలను ఇప్పటి ప్రభుత్వం లేకుండా చేసినదనడం వాస్తవం కాదని సాంఘిక సంక్షేమ ఎక్సయిజ్ మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు నేడు అసెంబ్లీలో ఖండించారు.

శ్రీ సంజీవయ్య మంత్రివర్గం జారీ చేసిన ఉత్తరువు లన్నిటిని అమలు పరుస్తున్నామని ఆయన అన్నారు

ఆ ఉత్తర్వులను అమలుపరచడంవల్ల ఉద్యోగాలలో హరిజన షెడ్యూల్ తెగలకు 17 శాతం వెనుకబడిన తరగతులకు 8% శాతం రిజర్వుచేయడం జరిగిందని ఆయన వివరించారు.

ప్రమోషనుల విషయంలో ప్రతి 24 ఉద్యోగులలోనూ తొమ్మిదవ సదవకాశం, ఇరవై రెండవ స్థానాలు షెడ్యూలు కులాలు కాక షెడ్యూలు తెగ అభ్యర్థులకు రిజర్వుచేసే పద్ధతినికూడా మంత్రి సమర్థించారు

పాంఘిక సంక్షేమ, ఎక్సయిజ్ శాఖల పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

కోత తీర్మానాలన్నిటిని తిరస్కరించి అనంతరం రు. 8.84 కోట్ల సాంఘిక సంక్షేమ పద్దులనూ రు 1.2 కోట్ల ఎక్సయిజ్ పద్దులనూ సభ ఆమోదించింది

మద్యపాన నిషేధాన్ని రద్దు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ప్రతిపక్ష సభ్యులు శ్రీమతి కమలాదేవి ప్రవేశపెట్టిన కోత తీర్మానం ఎక్కువ తేడాతో వీగిపోయింది ఈ తీర్మానానికి అనుకూలంగా 31 వోట్లు రాగా ప్రతికూలంగా 82 వోట్లు వచ్చాయి ఇండిపెండెంట్ సభ్యులు శ్రీ వానిలాల్ గోపాలకృష్ణయ్య శ్రీ పి. ఎల్. పుద్దీన్ అనైనీ ఉభయులు తటస్థంగా ఉన్నారు

సాంఘిక సంక్షేమానికి ఈ ఏడు ఎక్కువ కేటాయించడం లేదనడం యథార్థం కాదనికూడా మంత్రి ఖండించారు. అయితే అత్యవసర పరిస్థితి కారణంగా కొన్ని పథకాలను నిధులను తగ్గించవలసి వచ్చినదని ఆయన ఒప్పుకొన్నారు

మద్యనిషేధం

కాష్ట్రంలోని ఆంధ్రప్రాంతంలో మద్యనిషేధాన్ని రద్దుచేయాలనే ప్రతిపక్ష అభ్యర్థనను ప్రభుత్వం అంగీకరించలేదని మంత్రి శ్రీ అప్పారావు అన్నారు

ప్రస్తుత చట్టాన్ని సవరించాలనే మాదనకు కాని ఢిల్లీలోఉన్న పద్ధతి ప్రవేశపెట్టాలనే ప్రతిపక్ష సూచనను కాని ప్రభుత్వం ఆమోదించిందని ఆయన అన్నారు.

తెలంగాణా ప్రాంతంలో కూడా చివరకు మద్యనిషేధాన్ని అమలు పరచాలనేదే ప్రభుత్వ సంకల్పం అయినప్పటికీ వెంటనే విస్తరింపచేసే యోచన లేదని ఆయన అన్నారు.

ఆంధ్రప్రాంతంలో విజయవంతమైన అనంతరం తెలంగాణాకు కూడా విస్తరింపచేయడం జరుగుతుందని ఆయన అన్నారు

మద్యపాన నిషేధాన్ని రద్దుచేస్తే ఆదాయం పెరుగుతుందనే వాదనను మంత్రి అంగీకరించలేదు మద్యపాన నిషేధాన్ని రద్దుచేయడంవల్ల పెరిగే ఆదాయం మేరకు అమ్మకం పన్ను మొదలైన ఇతరరంగాలనుండి లభ్యమయే ఆదాయం తగ్గుతుందని ఆయన వివరించారు

మద్యనిషేధాన్ని రద్దు చేయడం వివరాలను తెలుప కాలమని అన్నారు

ద్వారా వ్యవసాయదారులపై మోపిన పన్నుల భారాన్ని కొంతవరకు తగ్గించవచ్చని కొంతమంది సభ్యులుచేసిన సూచనకు కూడా ఆయన అంగీకరించలేదు.

ఎక్సయిజ్‌కు హరిజనులు, ఇతరుల వల్లనే ఎక్కువగా ఆదాయం వస్తుందనీ అందువల్ల వారిపై భారం మోపడం కంటె పన్నులు చెల్లించే స్తోమతకు గల వ్యవసాయదారులపైనే భారమోపడం విధిని కాను భావిస్తానని ఆయన అన్నారు.

నీరా చక్కెర ఫ్యాక్టరీలు

నీరాతండి చక్కెర ఉత్పత్తి చేసే నిమిత్తం ఫ్యాక్టరీలను నెలకొల్పే ప్రతిపాదనపై పరిశీలన జరుగుతున్నదనీ, వచ్చే మే నెలారంభానికి ఇటువంటి కర్మాగారాలను రెండిని నెలకొల్పవచ్చని భావిస్తున్నామనీ, ఆయన అన్నారు

సైనికులకు బంజరుభూములు

సైనికులకు, వారి కుటుంబాలకూ పంపిణీచేసేనిమిత్తం బంజరుభూములను రిజర్వు చేయాలనే ప్రభుత్వ విధానాన్ని ఆయన సమర్థించారు. సైనికులలో అధిక భాగం హరిజన వర్గానికి చెందినవారేనని భూమి లేని పేదవారేనని ఆయన అన్నారు.

షెడ్యూల్ కులాలు తెగల విషయంలో తప్పు మిగతావారికి విద్యా సౌకర్యాలను కల్పించడంలో కులాన్ని కాక ఆర్థికంగా వెనుకబడిన తనాన్ని ప్రమాణంగా తీసుకోవలసే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు.

రామన్నపేటలో మంత్రి చెన్నారెడ్డికి పౌర సన్మానం

రక్షణనిధి విరాళంక్రింద రు 18 377-ల సమర్పణ

నల్గొండ, మార్చి 18 (ఎ యస్. యస్)

రాష్ట్ర ప్రణాళిక, పంచాయతీ శాఖ్‌లమంత్రి డాక్టర్ యం చెన్నారెడ్డి ఈ నెల 14వ తేదీన రామన్నపేటను సందర్శించిన సందర్భంలో ఆయనకు పట్టణ మునిసిపాలిటీ ఆధ్వర్యాన పౌరసన్మానం జరిగింది.

శ్రీ టి. హయగ్రీవాచారి ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించారు.

రామన్నపేట పట్టణ మునిసిపాలిటీ అధ్యక్షుడు శ్రీ ఇళ్ళల్ సభ్యుడ సభ్యత్వాన్ని చదివారు.

కొత్తగూడెం మునిసిపాల్టీ ప్రాంతంక్రింద చేర్చాలని రామన్నపేట వ్యవసాయ సమస్యల నిమిత్తం విద్యుచ్ఛక్తి సౌకర్యాన్ని కల్పించాలని శ్రీ ఇళ్ళల్ విజ్ఞప్తి చేశారు.

మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ప్రసంగిస్తూ స్వాతంత్ర్య సమరాన్ని జ్ఞాపకం చేస్తూ దారిద్ర్య నిర్మూలనకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందనీ, వివిధ రంగాలలో తగినంత అభివృద్ధి కనుపడుతున్నదనీ అన్నారు.

విద్యుచ్ఛక

అసెంబ్లీలో పరిశ్రమల శాఖ పద్దుల ప్రతిపాదన

(కీర్త పేజీ తరువాయి)

పాటు ముందు గుంటూరు [illegible] ఏర్పాటు చేయడం ముఖ్య కేంద్రాలలో సమగ్ర చేనింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి

[illegible] ప్రభుత్వం శాస్త్రీయ పారిశ్రామిక రీతిలో పరిశ్రమల శాఖ వారు మంజూరు చేసిన ప్రత్యేక పథకం క్రింద రిజిస్టరుకు శిక్షణను అరికట్టడానికి చర్యలు తీసుకున్న హైదరాబాద్, కే-కే అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చూస్తున్నది.

తోళ్ళ కేంద్రాలను ఇంకా ఎక్కువ పెట్టడానికి మాస్టరు ప్లానులో తెలుపబడినట్లుగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో [illegible] 1963-64 సంవత్సరానికి రూ 11.6 లక్షల కేటాయింపు చేయబడింది

కొల్హాపురి చెప్పుల పరిశ్రమ

1963-64లో ప్రణాళికలో రూ 00 లక్షల ప్రణాళికలో కాకుండా రూ 7.700లు కేటాయించడాయి కొల్హాపురి పరిశ్రమకు మొత్తం ప్రణాళికా కేటాయింపు రూ 700 లక్షలు.

చేతి పనులు

1963-64 మరొకటి ప్రత్యేక పథకాలు అమలు జరుపబడ్డాయి. పారిశ్రామికాభివృద్ధి రూ పనులు [illegible] కనిపెట్టడానికి సమీక్షా, పరిశోధన కేంద్రం కృషి చేస్తూ ఉన్నది తూర్పు ప్రణాళిక క్రింద 1963 64 సంవత్సరానికి రూ. 8.43 లక్షల కేటాయింపు చేయబడింది. ఇండస్ట్రీలో చేతి పనులలో [illegible] సహకార సంఘాలకు అప్పులు నిర్వహణ సహాయానికిగాను ప్రోత్సాహం, సామగ్రి సరఫరా ఇవన్నీ పథకాలు. అన్ని చేతిపనుల సంఘాలు సహకార ప్రతిపదిక పై పనిచేస్తూ ఉన్నాయి. వాటికి శిక్షణ తదితర సామాన్య సౌకర్యాలు ఏర్పాటు చేయబడ్డాయి హైదరాబాదు, వరంగల్లు, విజయవాడ, రాజమండ్రి విశాఖపట్టణం అనంతపురం తిరుపతి [illegible] కేంద్రాలను ఏర్పాటు చేయడంతో సూర్కెటింగు పనులు [illegible] తీరిపోయింది. ప్రస్తుత సంవత్సరంలో రూ. 11 లక్షల వస్తువులను కొనడం రూ. 12 లక్షల వస్తువులను అమ్మడం జరిగింది. చేతిపనులకు [illegible] కొత్తగా స్వతంత్రతనిచ్చడానికి ముఖ్యంగా ఎగుమతులకు అధికం చేయడానికి ప్రోత్సహించడంతోపాటు ఒక తర్వగా జీవనోపాధి నిలుపుదల) సాంకేతికాభివృద్ధి సాంఘికాయిక సమూహాల పునరుద్ధరణ మొదలైన పనులు విషయంలో రెండవ పంచవర్షప్రణాళిక చివరి భాగంలో చర్యలు తీసుకోవడం జరిగింది.

పట్టు పురుగుల పరిశ్రమకు 1963-64 సంవత్సరానికి ప్రణాళిక క్రింద రు 2.25లక్షలు ప్రణాళికలో కాకుండా రు 4.02 లక్షలు కేటాయించబడ్డాయి

నిరుద్యోగ నిర్మూలన

ప్రస్తుత మున్న చిన్నతరహా పరిశ్రమలు కుటీర పరిశ్రమలలో ఉద్యోగ పరిస్థితి మెరుగుపరచడానికి కొత్త పరిశ్రమలను స్థాపించడానికి 1960 61 1961-62 సంవత్సరాలలో రూ. 5.80 లక్షలు రుణాలు. [illegible] దాదాపు 122 సహకార సంఘాలకు వ్యక్తులకు పంచడం జరిగింది. సహకార పరిశ్రమలు మరో 1248 మందికి ఉద్యోగం దొరికింది 1961-62 లో ఆంధ్రప్రదేశ్ వాక్స్ లోన్లకు రు 150 లక్షలు మొత్తం మంజూరుచేయబడ్డది నిరుద్యోగులకు ఉద్యోగాలివ్వడంద్వారా మరో 480 మందికి అదనపు వృత్తిని కల్పించింది దిగువ వృత్తులలో వాక్స్ లోన్లు శిక్షణ సౌకర్యాలను కలుగజేస్తున్నది 1 రాత్రి పని 2 వడ్రంగం, 3. వైర్ మెన 4. ప్లంబింగు. 5 కేబినెట్ వర్క్. 6 మోటారు మెకానిక్స్ 7 సిమెంటు పైపులు 8. లోయర్ గ్రేడ్ ఇంజినీరింగ్ 9. హాండీక్రాఫ్ట్ శిక్షణ 1963-64 సంవత్సరానికి గ్రాంటు అప్పులు నిర్మాణ ఖర్చులు మొదలైనవాటికింద రు. 10 లక్షల కేటాయింపు చేయబడింది. అంట నగరాలలో వున్న స్వర్ణకారులకు వృత్తి కల్పించడానికి రూ పొందించిన పథకాలకోసం రు. 2.5 లక్షల మొత్తం ఏర్పాటు చేయబడింది

సహకార మిల్లులు

మూలు మిల్లులలో పెట్టుబడి పెట్టేటందుకు 1963-64 సంవత్సరానికి రూ. 2.49 లక్షలు మాత్రమే కేటాయింపు చేయబడినప్పటికీ, ఈ క్రొత్త మిల్లులకు కావలసిన ఆర్థిక అవసరాలకోసం ఆల్ ఇండియా హేండ్లూం బోర్డు తదితర వనరులనుండి చాలినంత [illegible] కావాటానికి వీలుంటుందని నమ్మకం ప్రభుత్వంవారికున్నది

సహకార పరిచదారఫ్యాక్టరీలు

సహకార పరిచదార ఫ్యాక్టరీలకు సాంకేతికంగాను తదితర విషయాలలోను సలహానిచ్చేందుకు పరస్పరంగా ప్రయోజనాన్ని పొందేటందుకు వీలుగా "ఆంధ్రసహకార పంచదార ఫ్యాక్టరీల సమాఖ్య" నొకదానిని ఇటీవల అనకాపల్లిలో రిజిష్టరుచేశారు త్వరలో అది పని ప్రారంభిస్తుంది

రెండవ పంచవర్ష ప్రణాళిక క్రింద ప్రారంభించిన ఐదు సహకార పంచదార ఫ్యాక్టరీలకు సాంకేతికంగా సలహాలను ఇచ్చే ఉద్దేశంతో, సహకార పంచదార ఫ్యాక్టరీల సాంకేతిక అధికారిగా పంచదార పెద్దాపురంలో ని నృపతుంగవర్మ సీనియరుసాంకేతిక అధికారిని ఇటీవల ప్రభుత్వంవారు నియమించారు

కంట్రోలు వస్తువులు

ఇనుము, ఉక్కు, రేకులు తీగల విషయంలో తప్ప ఇనుము ఉక్కు సరఫరా సంతృప్తికరంగావున్నది రేకులు, తీగలు కేటాయింపు చాలినంత లేకపోవడం వల్ల రాష్ట్రంలోనూ పెంచవలసిందిగా భారత ప్రభుత్వాన్ని మన ప్రభుత్వం గట్టిగా కోరుతూవుంది ఇందుకు భారత ప్రభుత్వం తమ అశక్తతను వ్యక్తపరిచారు ఈ రేకులు ఉప్పత్తిచేసే సంస్థల వద్ద ఎన్నో ఆర్డరులు వుండిపోయాయి. అదనంగా వీటిని కేటాయించడం జరిగితే అది కేవలం కాగితాలపై వ జరిగిన కేటాయింపే అవుతుంది అందుచేత 1962-63 మొదటి అయి నెలలకు మన రాష్ట్రానికి కేటాయింపు ఏమీ జరగలేదు. మొత్తందేశం అంతటికి ఈ పద్ధతే అవలంబించబడింది.

బొగ్గు, కోకు:— 1961 లో ఈ రాష్ట్రానికి నెలకు 2040 వేగన్లు కేటాయించడం జరిగింది. 1-5-63 లగాయతు ఈ పరిమాణం 1147 వ్యాగన్లకు తగ్గించడానికి ఉద్దేశించ బడింది. కాని భారత ప్రభుత్వానికి గట్టిగా విన్నవించుకోవడంవల్ల ఈ కేటాయింపు మొదటి దఫా 1800 వేగన్లకు అటు తర్వాతి 2030 వాగన్లకు పెంచడం జరిగింది పరిస్థితులు విస్తరించబడుతూ వుండడంవల్ల కొత్తవి నెలకొల్పబడుతూ వుండడంవల్ల పూర్తి అవసరాలను తీర్చడానికి ఈ కేటాయింపు చాలదు ఈ కేటాయింపులో అవసరమైన దాంట్లో కొంతభాగానికిమాత్రమే సరిపోతుంది

భారత ప్రభుత్వంవారి కోరికమీదను బొగ్గు సరఫరా సమంగాను నిరవధికంగాను జరిపేటందుకు వీలుగా ఈ రాష్ట్రంలోని కేంద్ర ప్రాంతాలలో బొగ్గు నిల్వలు ఏర్పాటు చేయబడుతున్నాయి. వీటివద్ద నుంచి వినియోగదారులు, రోడ్డు ద్వారా బొగ్గు రవాణా చేయవలసి వుంటుంది

సిమెంటు:- 1963 ప్రారంభంనుంచీ సిమెంటుసరఫరా ఆదరణీయ స్థితి కరంగా వున్నది భారతప్రభుత్వంవారు ఈ రాష్ట్రానికి పావుసాలుకు 60 900టన్నులు రాష్ట్రం కోటా పొందవలసినదిగా కేంద్రాన్ని గట్టిగా కోరుతూ వేయింది. కాని దురదృష్టవశాత్తు అత్యవసరపరిస్థితి కారణంగా కేంద్రం 1963 మొదటి పావుసాలుకు లగాయతూ 25 వంతు రాష్ట్రానికోటాలో తగ్గించబడ్డారు. అంటే పావుసాలకు ఇదివరకు 9 900టన్నులు వుండగా ఇప్పుడు 6 3 4 5 టన్నులకు తగ్గించడం జరిగి దన్నమాట. సరఫరా స్థితి చాలా అసంతృప్తికరంగా ఉన్నది 1963 ఆంధ్రప్రదేశ్ సిమెంటుకంటోలు ఉత్తరువు రాష్ట్రం అంతటా నిర్మాణ పద్ధతిపై సిమెంటు సంపీడిని క్రమపరచేటందుకు జారీచేశారు

ఇటీవల నేను ఢిల్లీ వెళ్ళినప్పుడు మన రాష్ట్రంలో సిమెంటు విషయంలో నిర్వర్తిస్తున్న నిర్వహణ గురించి కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రిగారితో చర్చించేటప్పుడు వాకకలిగింది వచ్చే పావుసాలుకు రాష్ట్రానికి సిమెంటు కేటాయింపులో మనం కోరిన పెంపుదలను గురించి పరిశీలించడానికి వారు దయతో సమ్మతించారు. ఈ లోగా శాస్త్రీయ పద్ధతిని భారత ప్రభుత్వంవారు ఈ రాష్ట్రానికి అతిత్వరలో 5100 టన్నులనుండి 6000 టన్నులవరకు అదనపు కేటాయింపును మంజూరు చేయవచ్చని తెలుస్తూంది

సహకార మిల్లులు

సహకార పరిచదార ఫ్యాక్టరీలకు సాంకేతికంగాను తదితర విషయాలలోను సలహానిచ్చేందుకు పరస్పరంగా ప్రయోజనాన్ని పొందేటందుకు వీలుగా "ఆంధ్రసహకార పంచదార ఫ్యాక్టరీల సమాఖ్య" నొకదానిని ఇటీవల అనకాపల్లిలో రిజిష్టరుచేశారు త్వరలో అది పని ప్రారంభిస్తుంది

రెండవ పంచవర్ష ప్రణాళిక క్రింద ప్రారంభించిన ఐదు సహకార పంచదార ఫ్యాక్టరీలకు సాంకేతికంగా సలహాలను ఇచ్చే ఉద్దేశంతో, సహకార పంచదార ఫ్యాక్టరీల సాంకేతిక అధికారిగా పంచదార పెద్దాపురంలో ని నృపతుంగవర్మ సీనియరుసాంకేతిక అధికారిని ఇటీవల ప్రభుత్వంవారు నియమించారు

కంట్రోలు వస్తువులు

ఇనుము, ఉక్కు, రేకులు తీగల విషయంలో తప్ప ఇనుము ఉక్కు సరఫరా సంతృప్తికరంగావున్నది రేకులు, తీగలు కేటాయింపు చాలినంత లేకపోవడం వల్ల రాష్ట్రంలోనూ పెంచవలసిందిగా భారత ప్రభుత్వాన్ని మన ప్రభుత్వం గట్టిగా కోరుతూవుంది ఇందుకు భారత ప్రభుత్వం తమ అశక్తతను వ్యక్తపరిచారు ఈ రేకులు ఉప్పత్తిచేసే సంస్థల వద్ద ఎన్నో ఆర్డరులు వుండిపోయాయి. అదనంగా వీటిని కేటాయించడం జరిగితే అది కేవలం కాగితాలపై వ జరిగిన కేటాయింపే అవుతుంది అందుచేత 1962-63 మొదటి అయి నెలలకు మన రాష్ట్రానికి కేటాయింపు ఏమీ జరగలేదు. మొత్తందేశం అంతటికి ఈ పద్ధతే అవలంబించ బడింది.

చేనేత పరిశ్రమ

చేనేత పరిశ్రమాభివృద్ధికోసం 1963-64 సంవత్సరంలో రాష్ట్ర వార్షిక ప్రణాళికలో రూ 45 లక్షలు కేటాయించబడింది. దీనికి తక్కువ మొత్తం కేటాయించబడినందువల్ల, వెలవారీ కొనసాగింపు పథకాలు మాత్రం అమలు జరపబడ్డాయి.

చేనేత సంఘాలకు కావలసినంత నూలును సరఫరా చేసే దృష్టితో ఇటీవల పెట్టిన్పైల్ కమిషనను, ఒక పథకాన్ని ప్రవేశపెట్టారు దానినమనుసరించి సహకార రంగం క్రింద వుండె చేనేత పనివారికి నూలును అందించేటందుకు గాను, సరఫరా చేసే నూలు మిల్లులను ఎక్కువ సంఘాలకు జతపర్చడం జరిగింది. ఈ పథకం క్రింద ఆంధ్ర చేనేత సహకార సంఘాలు, హైదరాబాదు కేంద్ర చేనేత సహకార సంఘాల ఒక్కొక్క దానికి సరుపరాగా నెలకు 1385.1207 పేళ్ళు కేటాయించడం జరిగింది. ఈ పథకం గత జూలుగు నెలల మంచి అమలులో వున్నది. సహకార సంఘాలలో లేని చేనేత పనివారికి సరఫరా చేయడానికిగాను, దక్షిణ భారత మిల్లు యజమానుల సంఘం ద్వారా నెలకు 2 000 పేళ్ళ నూలు కేటాయించవలసిందిగా పెట్నెట్పైల్ కమిషనరును కోరడం జరిగింది.

రాష్ట్రంలోని చేత పనివారి సంఘాలు నూలు సరఫరా నిమిత్తం ప్రతి నెల ఇతర రాష్ట్రాల జాయింట్ స్టాక్ మిల్లులపై ఆధారపడి వుంటాయనే విషయం అందరికి తెలిసినదే. ఈ పరిస్థితిని తొలగించడానికి ఇదివరకే సూచించిన విధంగా సహకారపద్ధతిపై మూడు నూలు మిల్లులు ప్రారంభించబడ్డాయి. సహకార పద్ధతిపై ఇంకా 6 నూలు మిల్లులను నెలకొల్పడానికి తలపెట్టబడింది.

ఖనిజాభివృద్ధి

"ఖనిజాల అన్వేషణ" కార్యక్రమం క్రింద ఈ శాఖ డైమండుకోరు డ్రిల్లుకు కూడా ఇండెంటు చేసింది. వచ్చే 1963-64లో రాష్ట్రంలో లభ్యం కాగలవని నొన్న ప్రదేశాలలో రాగి, బంగారం కోసం డ్రిల్లింగు పనిని కొనసాగించడానికి తలపెట్ట బడింది.

రాయలసీమ ప్రాంతంలో ఖనిజ పరిశ్రమ ఇంకా అభివృద్ధి చేయడంలో సహాయ పడడానికిగాను రాష్ట్రమైన్సు డియాలజీ శాఖవారు ప్రాంతీయ కార్యాలయం ఒకటి కర్నూలులో 1962 ఫిబ్రవరినుండి పనిచేస్తోంది. ఈ ప్రాంతానికి ఇంజార్జిగా వున్న అధికారు ఖనిజాభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఆయన మినరలు కన్సెషన్ల కొరకు దరఖాస్తులు త్వరగా పరిష్కరించడానికి విచారణలుకూడా నిర్వహిస్తారు. కర్నూలులోని ప్రాంతీయ కార్యాలయం ఇయ ప్రదేశంగా పనిచేయడానికి నిజట్టి, రాష్ట్రంలో ఖనిజ పరిశ్రమకు ప్రోత్సాహం లభించేటట్లు చేయడానికి ఇతర ప్రాంతాల్లో అట్టి కార్యాలయాలు స్థాపించడానికి తలపెట్టబడింది.

వ్యాపార సరళి

కొత్తూరు సీతయ్య గుప్త	
ఫోన్ : 41255	
100 కలోగా 9ముల తూకం	
సోమవారం 18-3-1963	
పన్నబియ్యం కొ:	50-00 60-00
పన్నబియ్యం పా:	60-00 75-00
దొడ్డు బియ్యం	47-00 49-00
వరంగల్ మార్కెట్	
ఖైరీ	74-00 81-00
అక్కుళ్ళు కొ:	46-00 50-00
19 నెం బి:	50-00 54-00
34 నెం బి:	34-00 65-00
యం కె. కె.	— 63-00
కుమువ బి.	49-00 58-00
ఢిల్లి లోనాలు	62-00 38-00
కె. 12 బి:	60-00 31-00
కెల్ల లోన్నలు	34-00 45-00
చట్టి 3 రకం	27-50 8-00
పచ్చ	82-00 89-00
పసుపు	129-00 123-00
పెద్ద కందులు	51-20 58-35
ఎర్ర కందులు	44-00 47-00
పెసలు	42-00 42-76
మినుములు	61-00 38-70
పెసగలు	47-50 48-35
ఉలవలు	26-25 27-00
వెల్లం	86-00 55-00
మిర్చి	140-00 240-00
చింతపండు కొ:	50-00 76-00
ఉల్లిగడ్డ	180-50 24-00
గోధుమలు బి	54-00 60-00
ఎర్ర గోధుమలు	
మక్క	
కుమువలు	38-00 41-00
నువ్వులు	85-00 105-00
యిలాతి పలుకు	64-00 66-00
పెద్ద యిలాతి	91-00 92-00
అముదాలు	54-00 56-40
పత్తి గింజలు	38-00 36-00
మూనె	15-00
పెద్ద కాంబిపప్పు	70-00 78-00
చిన్న కాంబిపప్పు	62-00 68-00
మినుప పప్పు	88-00 90-00
పెసర పప్పు	65-00 66-00
పెసగ పప్పు	54-00 56-00
పిరిపెసగ పప్పు	67-00 77-00
అంకపప్పు	
ధనియాలు	50-00 66-00
ఇలాతి కాయ	

పుదీన	105-00
పాదరసం	2400
కర్పూరం	15-50
అవంగాలు	300-00
మిరియాలు	148-00
రాగితుక్కు	555-00
సీసం	182-00
తగరం	280-00
ఆర్జీ పిల్క	150-00-120-00

బొంబాయి మార్కెట్

బొంబాయి, మార్చి 18

బులియన్ కెండి రెడి	289-00
మూనె గింజలు రెడి	
వేరుపెసగ పెద్దది	39-50
నిజాం	40-25
కొరమాండల్ రెడి	41-50
మూనె గింజలు (బాయిదా)	
అవిసె పెద్దది	31-00
" చిన్నది	29-25
అముదాలు (మద్రాసు)	33-12
" పెద్దది	31-00
వేరు శనగ మూనె	16-20
అవిసెమూనె	12-20
కొబ్బరి మూనె	28-25
అముదం (మొదటి రకం)	18-00
" (రెండవ రకం)	12-50

ఆరబ్ ఐక్యతకు ప్రాతిపదిక

కైరో చర్చలలో సాధించామని ఇరాక్ మంత్రి ప్రకటన

బాగ్దాద్ మార్చి 18

గత వారంలో కైరోలో జరిగిన చర్చలలో అరబ్ ఐక్యత విషయంలో అంగీకారానికి ప్రాతిపదికనర్పడిందని ఇరాక్ విదేశాంగ మంత్రి పనీల్ నేడు ఇక్కడ అన్నారు,

బంద్రా, చెంబూర్ ప్రాంతాలలో కృష్ణమీనన్ ప్రసంగాలు

అనుమతినిచ్చినందుకు మహారాష్ట్ర అసెంబ్లీలో ప్రశ్నలు

బొంబాయి మార్చి 18 (పి టి ఐ)

హోంమంత్రి మార్డుకాలిలో రాజకీయ సమావేశాలు నిర్బంధమేనప్పటికి గత డిసెంబరులో బొంబాయి నగరంలోని బాంద్రా, చెంబూర్ కాలనీలలో శ్రీ వి. కె. కృష్ణమీనన్‌కు బహిరంగ సభల్లో ఉపన్యసించడానికి అనుమతి ఎట్లా ఇచ్చారని పి. యస్ పి. సభ్యుడు శ్రీ యస్. యం పింటో నేడు మహారాష్ట్ర శాసనసభలో ప్రశ్నించారు

హోంమంత్రి శాఖ మంత్రి శ్రీ హెలామి కాలియార్ జవాబు సమాధానమిస్తూ బాంద్రా సమావేశం రాజకీయ సంబంధమైనదికాదు కాబట్టి అనుమతి ఇవ్వబడింది చెంబూరు సభలకు శ్రీ మీనన్ అనుమతికోరలేదు. అయినప్పటికి అవి రాజకీయ సభలు కావు అని చెప్పారు.

గల పండితులు, కన్నడంలో రచించిన తెలుగు సాహిత్య చరిత్ర తెలుగులో రచించిన కన్నడ సాహిత్య చరిత్రల పోలికలను, సంబంధించిన విషయాన్ని గురించి ఈ పరిషత్ త్వరలోనే పరిశీలించనున్నది.

కన్నడ సాహిత్య పరిషత్‌కు రాష్ట్రప్రభుత్వ గ్రాంటు

సుహృద్భావ చిహ్నంగా రు. 2500/ల మంజూరు

హైదరాబాదు మార్చి 18

(ఎ. యస్ యస్.) ఆంధ్రప్రదేశ్ కన్నడ సాహిత్య పరిషత్‌కు సుహృద్భావ చిహ్నంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1962-63 కు రు. 2500 లు గ్రాంటును మంజూరు చేసింది.

పరిషత్ అధ్యక్షుడు నళ్ళుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న కన్నడ ప్రజలు నలుపుతున్న సాంస్కృతిక అభివృద్ధి ప్రయత్నాలకు దోహదం చేయడం. ఆంధ్ర సంస్కృతి సాహిత్య సాంప్రదాయాలను కన్నడులు పరిగా అవగాహనం చేసుకోవేట్లుగా తోడ్పడటం కన్నడ సంస్కృతి సాహిత్య సాంప్రదాయాల పట్ల అభిరుచి గల కన్నడ ప్రజలకు, యితరులకు ప్రోత్సాహమివ్వడం ఈ పరిషత్ లక్ష్యాలుగా వారు పేర్కొన్నారు.

కన్నడ తెలుగు భాషలలో ప్రవేశం

ఆకాశవాణి

బుధవారం 20-3-1963

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లమునవార్తలు 6-45 భక్తిరంజని 6-55 సూక్తి ముక్తావళి 7-00 తెలుగులోవార్తలు 7-15 పత్రికాంశాలు 7-20 ఎస్. శ్రీరామశర్మ 7-45 అశాలకు కులకర్ణి. భయాల్ 8.00 ఆంగ్లమున వార్తలు 8-15 దేశభక్తి పాటలు 8-30 మంజా బలరామశర్మ: వేణువు 9-00 ప్రసార సమాప్తి

మ: 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుండి రిలే) 1-00 మహిళా సమాజం స్త్రీల కార్యక్రమము 1-30 అశాలకు కులకర్ణి: భయాల్ 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ బి వలె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాదు బి వలె 2-30 ప్రసార సమాప్తి

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 కన్నడ శ్రోతలకు 7-00 తెలుగులో వార్తలు 7-15 ఆంధ్రప్రదేశ్ మే మాచవా కాపాధన్ 8-00 అవసరమైగట్టు వాటిక 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-45 మగమ్ రుంగీన్ 10-00 అశాలకు కులకర్ణి భయాల్ 10-30 ఆంగ్లమున వార్తలు 10-35 వాతావరణ మూచన. ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

89 42 మీ (3365 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి

49.02 మీ 4920 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 12-30 హైదరాబాదు ఎ వలె 2-00 వాతావరణ సూచన, మంజా బలరామశర్మ: వేణువు 2-30 ప్రసార సమాప్తి

60.12 మీ (4990 కిలోసై)

సా: 3-00 హైదరాబాద్ ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఎస్. శ్రీ రామశర్మ 8-00 హైదరాబాద్ ఎ వలె 9-30 హైదరాబాదు ఎ వలె 10-00 కాశ్మీరు కృష్ణ 10-30 హైదరాబాదు ఎ వలె 10-35 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం 6-35 ప్రసార విశేషాలు 6-40 ఆంగ్లంలో వార్తలు 6-45 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే) 6-55 సూక్తి ముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 వేటి విశేషం 7-20 సవరంగిడి 7-30 కె. రాజమణి 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 దేశభక్తి పాటలు 8-30 హైదరాబాదు వలె 9.00 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే) 1-30 భారత దేశము చైనా భూతంధూపకం 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ మూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 గ్రామస్థుల 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 బొమ్మరిల్లు పాటలు 7-45 రణదుందుభి 8-00 నాటిక (హైదరాబాదు నుండి రిలే) 8-40 విరాము సంగీతం 9-00 ఆంగ్లమున వార్తలు 9-45 లలిత సంగీతం 10-00 కె. రాజమణి 10-30 ఆంగ్లమున వార్తలు 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

అధిక ఆహారోత్పత్తి ద్వారానే ఆకలిబాధ నివారణ

మంత్రి బలరామిరెడ్డి ఉద్ఘాటన

హైదరాబాదు, మార్చి 18

అనునిత్యం పెరిగిపోతున్న ప్రపంచ జనాభాకు ఆకలి బాధనుండి విముక్తి కలిగించడానికి అధికాహారోత్పత్తి సాధించ వలసిన అవసరాన్నిగురించి ప్రజలలో విరివిగా ప్రచారం సాగించాలని రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ వి. బలరామిరెడ్డి ఇక్కడ నేడు అమెరికా సాంస్కృతిక కేంద్రంలో ప్రసంగిస్తూ ఆకలినుండి విముక్తి వారాన్ని ప్రారంభించారు.

రాష్ట్రంలో ఆహారోత్పత్తిని పెంచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఆయన వివరించారు.

అవసరమైన సౌకర్యాలన్నీ సమకూర్చే పక్షంలో ఆంధ్రప్రదేశ్ వైశాల్యంలో ఎక్కువ శాతం లేనప్పటికి ఎక్కువ పంట తీయగలదని శ్రీ బలరామిరెడ్డి అన్నారు. నల్గొండ గోదావరిలో అమెరికా సంస్థ ఫోర్డ్ ధర్మసంస్థ సహకారంతో సాగుతున్న ప్యాకేజి పథకంద్వారా అధిక రాలు పండివచ్చిందని ఆయన అన్నారు.

అమెరికా సాంస్కృతిక కేంద్రం ప్రధానాధికారి శ్రీ సి యస్. సావలాస్ మంత్రికి ఇతర అతిథులకు స్వాగతం చెబుతూ ఐక్యరాజ్య సమితి ఆహార వ్యవసాయ సంస్థ ప్రారంభించిన "ఆకలినుండి విముక్తి" ఉద్యమంపట్ల అమెరికాకు ఎంతో ఆసక్తిగలదని అన్నారు. ప్రసంగానికి ఆకలిబాధనుండి విముక్తి కలిగించడానికి ప్రపంచ రాజ్యాలన్నీ హృదయపూర్వకంగా సమష్టిగా ప్రయత్నాలు సాగించవలసిన అవసరాన్ని గూర్చి ప్రెసిడెంట్ కెన్నెడీ పంపేశాన్ని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంలో రెండు చిత్రాలను ప్రదర్శించారు. రేపు డాక్టర్ విలియమ్ పికెట్ ప్రసంగిస్తారు

ప్రతిపక్షాల విమర్శ

(కీర్త పేజీ తరువాయి)

ద్వితీయ ప్రణాళికలో పేపూర్తికావలసి ఉన్నది అయితే కొచ్చిన్ వద్ద రెండవ కాగితాల నిర్మాణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి మరుకుగా పనులు జరుగుతున్నాయని ఆయన అన్నారు. కేంద్రప్రభుత్వం యాజమాన్యం సహకరిస్తున్నప్పటికి పాతకాలపుపరికరాలతోటి ప్రాగాటూల్స్ కార్పొరేషను పనిచేస్తున్నదని ఆయనఅన్నారు. భారీమోటారు పరికరాల ఫ్యాక్టరీని, మెరిన్ డీజిల్ ఇంజను ప్లాంటునూ మొదట ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పాలని సంకల్పించినదరకు మధ్యాస్‌లో నెలకొల్పడం జరుగినదని ఆయన అన్నారు. కేంద్రం దృష్టిలో దక్షిణ భారత మంటే ఒక్క మద్రాస్ రాష్ట్రమేనని శ్రీ పిల్లలమర్రి నిశితంగా విమర్శించారు

ఈ విచార కరమైన పరిస్థితికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండే బాధ్యత అని ఆయన అన్నారు మెరిన్ డీజిల్ ఇంజన్ ప్లాంటు భారీ మోటారు పరికరాల ఫ్యాక్టరీ ఏర్పాటు విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను విడుదల చేయాలని ఆయన కోరారు.

మిగ్ విమానాల కార్మాగారాన్ని రాష్ట్రంలో నెలకొల్పే విషయంపై రాష్ట్ర ప్రభుత్వం ఏమి కృషిచేసిందో తెలుసుకోగోరుతున్నానని ఆయన అన్నారు.

"రాష్ట్ర ప్రభుత్వం మిన్నకుండరాదు"

పరిశ్రమలను అభివృద్ధి పరచవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని భావంతో రాష్ట్ర ప్రభుత్వం మిన్నకుండరాదని శ్రీ పిల్లలమర్రి అన్నారు. ముఖ్యంగా భారీ పరిశ్రమల ఏర్పాటు విషయంలో అలా మిన్నకుండ రాదని ఆయన అన్నారు. భారీ పరిశ్రమలను నెలకొల్పనిదే ఇటు నిరుద్యోగ సమస్య పరిష్కరించడం కాని లేక చిన్న మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలమైన వాతావరణాన్ని చక్కచేయడం కాని జరగదని ఆయన అన్నారు

రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం కార్యాలు రాష్ట్ర సమస్యలపట్ల ఆసక్తి చూపడంలేదని హైదరాబాద్‌లో విమర్శ వినవచ్చినదని, రాష్ట్రప్రభుత్వమే తమతో సంప్రదించుటను పొందడం లేదని కేంద్ర మంత్రులు వ్యక్తంచేసినటు తెలిసినదని ఈ రెంటిలో నిజమేదో తనకు తెలియలేదని శ్రీ పిల్లలమర్రి అన్నారు.

ప్రాంతీయ అసమానతలు

ప్రాంతీయ అసమానతలు తొలగించడానికి చర్యలు గైకొనడం అవసరమని శ్రీ జి.వి. కొండయ్య (కాం) అన్నారు. సిమెంటు పంపిణీ సరిగా జరగడం లేదని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో తగినంతగా పరిశ్రమలు లేకపోవడానికి కేంద్రాన్ని నిందించి ప్రయోజనంలేదని ఆయన అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమలు

హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్నంలో మాత్రమే పరిశ్రమలు కేంద్రీకృతమైనాయని రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమలను వ్యాపింపచేయాలని శ్రీ వి. వాగభూషణం (కమ్యూ) అన్నారు.

టెక్స్‌టైల్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌ను నెలకొల్పడం అవసరమని ఆయనఅన్నారు లేదు అధికార్ల శిక్షణకు రాష్ట్రంలో విద్యాసంస్థ నెలకొల్పే అవసరాలను పరిశీలించడం అవసరమని ఆయన అన్నారు. వర్ విల్క్స్ పిరిపూర్ పేపర్ మిల్స్‌ను ప్రభుత్వం తీసుకోవాలని ఆయన సూచించారు.

సింగరేణి గనులలోని కార్మికులకు గృహవసతి సౌకర్యం కలుగజేయాలని కూడా శ్రీ వాగభూషణం సూచించారు.

రాష్ట్రంలో ఎరువుల ఫ్యాక్టరీలు

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయరాష్ట్రమైనందువల్ల ఎరువుల